www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి మద్దతుగా రహ్మత్ నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి | సోమవారం 27, అక్టోబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 159 | పేజీలు: 08 | వెల: 5/

# స్థానిక ఎన్నికల్లో 69% రిజర్వేషన్లు

- స్థానిక ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం , ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం
- తమిళనాడు తరహాలో తెలంగాణలో 'విద్యార్థులకు అల్పాహార పథకం'
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ కూడా..
- చెన్నైలో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన భారీ సభలో సీఎం రేవంత్
- రేవంత్ నాయకత్వంలో అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ: స్టాలిన్





హైదరాబాద్,అక్టోబరు26 (వార్త వేదిక సూర్య):
తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు కల్పించబోతున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందులో ఓబిసిలకు 42 శాతం, 27 శాతం ఎస్సీ, ఎస్టీలకు, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్‌లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో 'విద్యలో ముందంజ'లో కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు అవలంభిస్తున్న సిఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం త న హృదయాన్ని తాకిందని సిఎంపేర్కొన్నారు.

బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంతో పేద విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తెలంగాణలోనూ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నందుకుసంతోషంగా ఉందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

అన్నాదొరై, కరుణానిధి, కామరాజ్ నాడార్ వంటి గొప్ప యోధులు జన్మస్థలం తమిళనాడు అని ఆయన అభివర్ణించారు. కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయ నిధిలను అభినందిస్తున్నానని ఆయన తెలిపారు. ఇందిరా గాంధీ కామరాజ్ ప్లాన్‌ను అనుసరించారని సిఎం రేవంత్ అన్నారు. కామరాజ్ తమిళనాడులో తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం అనుసరిస్తోందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉంటుందన్నారు.

తమిళనాడు, -తెలంగాణల మధ్య సారూప్యతలున్నాయి నాన్ ముదలవన్ (స్కిల్ డెవలప్‌మెంట్) రూ.10 వేల ఉపకార వేతనం ప్రభుత్వ కళాశాలలకు వెళ్లే బాలురు, బాలికలకు ఇచ్చే ఈ స్కీమ్‌లు ఉండడం అదృష్టమని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమిళనాడు పేదలకు అండగా సిఎం స్టాలిన్ ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ కితాబునిచ్చారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉందని ఆయన అన్నారు. 1991 సరళీకరణ తర్వాత సరళీకృత ఆర్థిక విధానాలతో తమిళనాడులో మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగం అభివృద్ధి చెందిందని, తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలు అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. సామాజిక న్యాయం అమల్లో తమిళనాడు, మిగతా 2లో..

## పండుగ తరువాత కెటిఆర్ అరెస్టు!

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, అక్టోబరు26 (వార్త వేదిక సూర్య):
ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కెటిఆర్ అరెస్ట్ తప్పదని, పండుగ తర్వాత అరెస్టు ఉండే అవకాశం ఉందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీలో గురువారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ చేసి కెసిఆర్, కెటిఆర్‌లు ఎన్నికల్లో గెలిచారని ఆయన విమర్శించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయం ఏఐసిసి పరిధిలో ఉందని సరైన సమయంలో సరైన నిర్ణయంఅధిష్టానం తీసుకుంటుందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని పిసిసి అధ్యక్షుడు ధీమా వ్యక్తం చేశారు.


అభ్యర్థుల ఎంపిక గురించి సర్వేలు చేస్తున్నామని, సర్వేలో ఎవరు ముందుంటే వారికే సీటు ఇస్తామని ఆయన అన్నారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. సిఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్, బొంతు రాంమ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్ తో సహా పలువురు టికెట్ ఆశిస్తున్నారని, జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ఆయన తెలిపారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని ఆయన అన్నారు. డిసిసిల అంశంపై సమావేశంపై రాహుల్ గాంధీతో మీటింగ్ ఉంటుందని, ఈ



సమావేశానికి ఏఐసిసి కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని ఆయన చెప్పారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మిగతా 2లో..

## కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి...

- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ
- ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో కొమురం బీమ్ ప్రస్తావన




న్యూ ఢిల్లీ, అక్టోబరు26 (వార్త వేదిక సూర్య):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రోజున తన నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్"లో "జల్, జంగల్, జమీన్ హమారా" నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్‌కు మోదీ ఈ సందర్భంగా నివాళులర్పించారు. భీమ్ ధైర్యం, త్యాగం గురించి ప్రస్తావించిన మోదీ... ఆయన లక్షలాది మంది హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. మిగతా 2లో..




## ఇందిరమ్మ ఇళ్ల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు..

హైదరాబాద్,అక్టోబరు26 (వార్త వేదిక సూర్య):
ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు నాలుగు విడతలుగా అందచేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి




పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్‌హెచ్ ఎల్ ) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని మంత్రి తెలిపారు. కేవలం చెల్లింపుల షెడ్యూల్‌లో మాత్రమే మార్పులు జరుగుతాయని, లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

ఉపాధి హామీ పథకం కింద మిగతా 2లో..

## పేద ఖైదీలకి బెయిల్ ష్యూరిటీ ప్రభుత్వం చెల్లించాలి: సుప్రీం కోర్టు

న్యూ ఢిల్లీ, అక్టోబరు26 (వార్త వేదిక సూర్య):
దేశంలో జైళ్లలో మగ్గిపోతున్న విచారణలో ఉన్న పేద ఖైదీలకు సుప్రీం కోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నిందితులు బెయిల్ మంజూరు అయినప్పటికీ డబ్బులు లేక బెయిల్ బాండ్లు సమర్పించలేకపోవడంతో జైలులోనే ఉండిపోతున్న నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కీలక నిర్ణయం వెలువరించింది. ఏదైనా నేరం చేసి ఒక పేద వ్యక్తి అరెస్ట్ అయి, విచారణ ఖైదీగా జైలులో ఉండి బెయిల్ కోసం ష్యూరిటీ మొత్తం సమర్పించలేని పరిస్థితిలో ఉంటే... సంబంధిత ప్రభుత్వం జిల్లా న్యాయ సేవల సంస్థ ద్వారా విడుదలకు అవసరమైన మొత్తాన్ని అందించాలని సుప్రీం కోర్టు తెలిపింది. ఈ మేరకు ఒక ప్రత్యేకమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌వోపీ)రూపొందించింది. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టు చేసింది. అమికస్ క్యూరీ సూచనలను చేర్చిన తర్వాత సుప్రీంకోర్టు కొత్త ఎస్‌వోపీ రూపొందించింది.


వేలాది మంది విచారణలో ఉన్న ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీ... బెయిల్ బాండ్లను



సమర్పించకపోవడం (ష్యూరిటీతో కూడిన, షూరిటీ లేకపోయిన) వల్లే జైలులో మగ్గుతున్నారని తెలుసుకున్న సుప్రీం ధర్మాసనం... ఈ అంశాన్ని సుమోటోగా తీసు కుంది. అమికస్ క్యూరీ, మిగతా 2లో..

## పార్టీ పరంగా రిజర్వేషన్‌లకు ఒప్పుకోం : ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్,అక్టోబరు26 (వార్త వేదిక సూర్య):
స్థానిక సంస్థల ఎన్నికలను పాత పద్ధతిలో నిర్వహిస్తామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని బిసి జెఏసి చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్‌ల అమలుకు అంగీకరించ బోమని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్‌లను పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పిందని ఆయనన్నారు. సరైన వాదనలు వినిపిస్తే కోర్టు స్టే ఎందుకు ఇస్తుందని కృష్ణయ్య ప్రశ్నించారు. బిసిల తరఫున హైకోర్టులో వాదనలు వినిపిస్తామని ఆయనన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామన్నారు. సంవత్సరం నుంచి ఎన్నికలు వాయిదా పడుతున్నాయని మరో రెండు నెలలు వాయిదా పడితే ఏమవుతుందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికలు నాలుగేళ్లు వాయిదా పడ్డాయని గుర్తు చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమ ం తరహా ఉద్యమాలు చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# స్థానిక ఎన్నికల్లో 69% రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణల మధ్య సారూప్యత లున్నాయని ఆయన పేర్కొన్నారు.

**మేము కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం**

తాము కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భారతీయులంతా తమిళనాడు విద్యా విధానంతో స్ఫూర్తి పొందారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటగా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించింది తమిళనాడు రాష్ట్రమేనని ఆయన తెలిపారు. తమిళనాడు అమలు చేస్తున్న విద్యా విధానం తమకు ప్రేరణ కలిగించిందన్నారు. దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచిందని ఆయన కితాబునిచ్చారు. తెలంగాణలో తమ ప్రభుత్వం, తాను విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అందుకే విద్యా శాఖను తన దగ్గరే ఉంచుకున్నానని ఆయన పేర్కొన్నారు.

తమ రాష్ట్రంలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ నుంచి ప్రతి ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ తెలిపారు. పిపిపి విధానంలో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, దానికి చైర్మన్‌గా ఆనంద్ మహేంద్రను నియమించామని, కార్పొరేట్ సంస్థల అధిపతులను డైరెక్టర్లుగా నియమించామని సిఎం రేవంత్ తెలిపారు.

దక్షిణ కొరియాకు 32 గోల్డ్ మెడల్స్ మనకు 140 కోట్ల మంది ప్రజలు ఉన్నా ఒలింపిక్స్‌లో మనకు ఒక్క గోల్డ్ మెడల్ రాలేదని ఆయన వాపోయారు. 4-5 కోట్ల జనాభా లేని దక్షిణ కొరియాకు 32 గోల్డ్ మెడల్స్ వచ్చాయని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఒక క్రీడాకారిణికే మూడు అర్చరీ గోల్డ్ మెడల్స్ వచ్చాయని, మరి మన విజయ గాథ ఎక్కడ ఉందని సిఎం రేవంత్ ప్రశ్నించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో మనం ఎక్కడ ఉన్నామని, ఒక్క గోల్డ్ మెడల్ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 56 అంగుళాల ఛాతీతో ఏం ప్రయోజనం అని, అందుకే తాను యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీని ప్రారంభించానని ఆయన తెలిపారు. అందులో సంజయ్ గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, ఉపాసన కొణిదెల వంటి క్రీడాకారులతో పాటు కార్పొరేట్ సంస్థలను తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. స్పోర్ట్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమిళనాడు-, తెలంగాణల మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు కొనసాగాలి తమిళనాడు-, తెలంగాణల మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నానని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమిళ విద్యార్థులు, కోచ్‌లకు స్పోర్ట్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పిస్తామన్నారు. ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించే బాధ్యత తెలంగాణ-, తమిళనాడు తీసుకుంటాయని, మోడీ, అమిత్ షాతో అది సాధ్యం కాదని ఆయన అన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలు ఉండేవని, మేం వారంతా వేర్వేరు అని అనుకోవడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ విద్యార్థులంతా ఒకే చోట ఉండి చదువుకుంటారని సిఎం రేవంత్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి నర్సరీ ప్రారంభం ప్రతి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 1956లో ప్రారంభించిన ఐటీఐల్లో ఇప్పటికీ అదే సిలబస్ కొనసాగిస్తున్నారని, ఇప్పటికీ డీజిల్ మెకానిక్, ప్లంబర్ ట్రైనింగ్ ఇస్తున్నారని, అక్కడ శిక్షణ తీసుకున్న వారికి ఉపాధి లభించడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. టాటా కంపెనీ భాగస్వామ్యంతో తెలంగాణలో ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఇటీవలే మేం నూతన విద్యా విధానం తీసుకువచ్చామని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి నర్సరీ ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యపై చేసే వ్యయం భవిష్యత్ తరాల పెట్టుబడి తమిళనాడులో మాదిరే తెలంగాణలో కూడా అనేక ఉన్నత విద్యా సంస్థలున్నాయని, తమిళనాడు, తెలంగాణ దేశానికి రోడ్‌మ్యాప్‌లను ఇవ్వనున్నాయని, నాలెడ్జ్ హబ్‌లు కానున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యను విప్లవంగా తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. తమిళనాడు మాదిరే తెలంగాణ కూడా విద్యపై చేసే వ్యయాన్ని భవిష్యత్ తరాలపై పెట్టుబడిగా భావిస్తుందన్నారు. కేవలం విద్య మాత్రమే దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధనకు మార్గమని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన సోదరుడు తిరు స్టాలిన్‌కు, తమిళనాడు ప్రజలందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని సిఎం రేవంత్ పేర్కొన్నారు.

## పండుగ తరువాత కెటిఆర్ అరెస్టు!

(మొదటి పేజీ తరువాయి)

పిసిసి అధ్యక్షుడు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై చట్టబద్ధంగా పోతున్నాం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై చట్టబద్ధంగా పోతున్నామని, చాలామంది ఫోన్లు ట్యాపింగ్ చేశారని, వాళ్లు ఓడిపోతారని తెలిసి రెండు రోజుల ముందు అన్ని ఆధారాలు ధ్వంసం చేశారని పిసిసి అధ్యక్షుడు ఆరోపించారు. ఎన్నికలకు ముందు 14 రోజుల ఫోన్ ట్యాపింగ్ రికార్డు మాత్రమే తమ దగ్గర ఉందని ఆయన అన్నారు. వాళ్ల గవర్నమెంట్ పడిపోయాక టెలికాం సంస్థలు ఫోన్ రికార్డింగ్ వివరాలను ప్రభుత్వానికి ఇచ్చారని, అలా వాళ్లు దొరికి పోయారని పిసిసి అధ్యక్షుడు ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు అని, అందరి వాయిస్ లను రికార్డు చేశారని, తనది, రేవంత్ రెడ్డిది రెండున్నర ఏళ్ల నుంచి గత ప్రభుత్వం రికార్డు చేసిందని ఆయన తెలిపారు. తాను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత ప్రభుత్వం ఇచ్చింది, జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికిందని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. రెండు రోజుల్లో బిసి రిజర్వేషన్ల జిఓ బిసి రిజర్వేషన్ల జిఓ రెండు రోజుల్లో వస్తుందని, బిసి రిజర్వేషన్ల అంశంపై మరోసారి ముఖ్యమంత్రి మీటింగ్ పెట్టే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఏడాది కాలంలో ఎంతో పని చేశామని ఆయన తెలిపారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖీ కార్యక్రమం బాగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై బిజెపికి చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. కాళేశ్వరం విషయంలో సిబిఐ విచారణ విషయంలో బిజెపికి చిత్త శుద్ధి లేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అన్ని అవినీతి ప్రాజెక్టులపై సిబిఐ విచారణ జరిపితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. 48 గంటల్లో విచారణ చేస్తామని కిషన్ రెడ్డి అన్నారని, ఇప్పటివరకు దాని గురించి ఆయన మాట్లాడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సిబిఐ విచారణ జరపాలి రేవంత్ రెడ్డిది రెడ్డి సామాజికవర్గం అయినప్పటికీ బిసిల కొరకు గొప్ప నిర్ణయం తీసుకున్నారని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. రేవంత్ రెడ్డిని పిసిసి అధ్యక్షుడిగా, సిఎంగా చూశానని ఆయనలో మార్పు ఏమీ లేదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు సిఎంగా ఉంటారని ఆయన తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల గెలుపులో రేవంత్ రెడ్డి పాత్ర ఉందని, బిసి రిజర్వేషన్లపై బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బిసి బిల్లుకు కేంద్ర ఆమోదం తెలపవచ్చని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సిబిఐ విచారణ జరిపితే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో కవితకు ఏం సంబంధం కవితది ఆస్తుల పంచాయితీ ఉందని, కాంగ్రెస్‌తో కవితకు ఏం సంబంధం ఉందని ఆయన ప్రశ్నించారు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ఆయన అన్నారు. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారని ఆయన ప్రశ్నించారు.

బిఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయ్యిందని, బిఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదని ఆయన అన్నారు. ఏంచూసి బిఆర్ఎస్ ను ప్రజలు ఆదరిస్తారని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారని ఆయన ఆరోపించారు. పిసిసి పాదయాత్రపై ఢిల్లీలోనే నిర్ణయం పిసిసి పాదయాత్ర గురించి సిఎం రేవంత్ రెడ్డికి, ఇంచార్జ్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారని, కానీ, ఢిల్లీలో అందరి సమక్షంలోనే ఈ పాదయాత్రపై నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదని, కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు.

## పేద ఖైదీలకి బెయిల్ ష్యూరిటీ ప్రభుత్వం చెల్లించాలి: సుప్రీం కోర్టు

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సూచనలను చేర్చిన తర్వాత న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌సీ శర్మల ధర్మాసనం కొత్త ఈ కొత్త ఎస్‌వోపీని సిద్ధం చేసింది.దజిల్లా న్యాయ సేవల సంస్థ (డీఎల్ఎస్ఏ) రూ. లక్ష వరకు పూచీకత్తు మొత్తాన్ని సమర్పించవచ్చని... అయితే ట్రయల్ కోర్టు సమర్పిం చాల్సిన ష్యూరిటీ రూ.1 లక్ష కంటే ఎక్కువగా నిర్ణయించి నట్లయితే, ఆ మొత్తాన్ని తగ్గించడానికి దరఖాస్తును దాఖలు చేయాలని ధర్మాసనం పేర్కొంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం... ఎవరైనా విచారణలో ఉన్న ఖైదీకి బెయిల్ మంజూరు అయినప్పటికీ ఏడు రోజుల్లోపు జైలు నుండి విడుదల కాకపోతే, జైలు అధికారులు డీఎల్ఎస్ఏ కార్యదర్శికి తెలియజేయాల్సి ఉంటుంది. దీంతో డీఎల్ఎస్ఏ కార్యదర్శి వెంటనే ఆ ఖైదీ సేవింగ్స్ అకౌంట్‌లో నిధులు ఉన్నాయో లేదో ధ్రువీకరించడానికి ఒక వ్యక్తిని నియమిస్తారు. అయితే నిందితుడి వద్ద డబ్బు లేనట్టుగా తేలితే... జిల్లా స్థాయి సాధికార కమిటీ నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజుల వ్యవధిలోపు డీఎల్ఎస్ఏ సిఫార్సుపై పూచీకత్తు కోసం నిధులను విడుదల చేయమని నిర్దేశిస్తుంది. "విచారణలో ఉన్న ఖైదీకి పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఆర్థిక సహాయం ప్రయోజనాన్ని అందించాని సాధికార కమిటీ సిఫార్సు చేసిన కేసులకు, ఒక ఖైదీకి రూ.50,000 వరకు అవసరమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా ఏదైనా ఇతర సూచించిన పద్ధతి ద్వారా డ్రా చేసి సంబంధిత కోర్టుకు అందుబాటులో ఉంచాలని ఆదేశించవచ్చు" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

## ఇందిరమ్మ ఇళ్ల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు..

(మొదటి పేజీ తరువాయి)

రూ.60 వేలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. అలాగే ప్రస్తుతం రూఫ్ పూర్తి అయిన తరువాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాల మొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుందన్నారు.

ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తరువాత చెల్లించే మొత్తాన్ని రూ.1.40 లక్షలుగా అందచేయాలని ప్రభుత్వం నిర్ణయించనట్లు మంత్రి పొంగులేటి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.1.40 లక్షలను మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, మిగిలిన మొత్తాన్ని (రూ.60 వేలను)కూడా లబ్ధిదారుల ఖాతాల్లో ఉపాధి హామీ పథకం కింద అందచేస్తారని మంత్రి పొంగులేటి తెలిపారు. అలాగే, ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత మిగిలిన లక్ష రూపాయలను విడుదల చేస్తామన్నారు. పరిపాలనా సౌలభ్యం నేపథ్యంలో ఈ మార్పులు అనివార్యమయ్యా యని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి ప్రభుత్వంతో సహకరించాలని మంత్రి పొంగులేటి కోరారు.

# కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి...

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, కొమరం భీమ్ కథ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని కూడా ప్రధాని మోదీ చెప్పారు.

"ఇప్పుడు నేను మిమ్మల్ని గతస్మృతిలోకి తీసుకెళ్తాను. 20వ శతాబ్దం ప్రారంభంలో ఊహించుకోండి! ఆ సమయంలో స్వేచ్ఛకు ఎక్కడా ఆవకాశం లేదు. బ్రిటిష్ వారు భారతదేశం అంతటా దోపిడీ చేస్తూ... అన్ని హద్దులను దాటేశారు. ఆ కాలంలో హైదరాబాద్‌లో దేశభక్తిగల ప్రజలపై అణచివేత మరింత భయంకరమైనదిగా ఉండేంది. వారు క్రూరమైన, కనికరం లేని నిజాం దురాగతాలను కూడా భరించవలసి వచ్చింది. అప్పుడు పేదలు, అణగారిన, గిరిజన వర్గాలపై జరిగిన దారుణాలకు అవధులు లేవు. వారి భూములను లాక్కున్నారు... భారీ పన్నులు కూడా విధించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినవారి చేతులు కూడా నరికివేయబడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.అప్పుడు యువకుడిగా ఉన్న కొమురం భీమ్... ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. "అటువంటి క్లిష్ట సమయాల్ల, సుమారు 20 సంవత్సరాల వయస్సు గల యువకుడు ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడ్డాడు. ఈ రోజు నేను ఆ యువకుడి గురించి ఒక ప్రత్యేక కారణం కోసం చర్చిస్తున్నాను. అతని పేరును వెల్లడించే ముందు అతని ధైర్యం గురించి నేను మీకు చెబుతాను

నిజాంకు వ్యతిరేకంగా ఒక మాట మాట్లాడటం కూడా నేరం అయిన ఆ కాలంలో ఆ యువకుడు సిద్ధిఖీ అనే నిజాం అధికారిని బహిరంగంగా సవాలు చేశారు. రైతుల పంటలను జప్తు చేయడానికి సిద్ధిఖీని నిజాం పంపాడు. కానీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిద్ధిఖీని ఆ యువకుడు చంపారు. అనంతరం అరెస్టును కాకుండా విజయవంతంగా తప్పించుకోగలిగారు. నిజాం నిరంకుశ పోలీసుల నుంచి తప్పించుకుని... ఆ యువకుడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అస్సాంకు చేరుకున్నారు.

నేను చెబుతున్న ఆ గొప్ప వ్యక్తి కొమరం భీమ్. ఆయన జయంతి అక్టోబర్ 22న జరిగింది. కొమరం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. ఆయన కేవలం 40 సంవత్సరాలు మాత్రమే జీవించారు, కానీ ఆయన జీవితకాలంలో లెక్కలేనన్ని మంది ప్రజల హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో ఆయన కొత్త బలాన్ని నింపారు. ఆయన వ్యూహాత్మక నైపుణ్యాలకు కూడా ప్రసిద్ధి చెందారు. నిజాం పాలనకు ఆయన పెద్ద సవాలుగా మారారు. 1940లో నిజాం మనుషుల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. ఆయన గురించి వీలైనంత ఎక్కువ నేర్చుకోవడానికి యువత ప్రయత్నించాలని నేను కోరుతున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న కట్టేబోయిన శివకుమార్

**హైదరాబాద్, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల సూరారం పరిధిలో విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ మార్షల్ కట్టేబోయిన శివ కుమార్ చూపిన అసాధారణ ధైర్యం, తక్షణ స్పందన వల్ల ఒక వ్యక్తి ప్రాణాలు నిలిచాయి. ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కింద పడబోతున్న బైకర్ ను క్షణాల్లో రక్షించి శివ కుమార్ తన కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారు. ఈ ధైర్య సాహసాలను గుర్తించిన సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారులు, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నరసింహ రావు ద్వారా ఈ సంఘటనను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ అవినాష్ మహంతి గారు, ట్రాఫిక్ మార్షల్ శివ కుమార్ సేవలను ఘనంగా అభినందించారు. శివ కుమార్ యొక్క ఈ మానవత్వపు, అత్యంత విలువైన చర్యకు గుర్తింపుగా, కమిషనర్ గారు అతనికి 21,000/- (ఇరవై ఒక్క వేల రూపాయలు) నగదు రివార్డుతో పాటు ప్రత్యేక అవార్డును అందజేశారు.




ప్రమాద సమయంలో శివ కుమార్ చూపిన ధైర్యం, అప్రమత్తత ఎందరికో ఆదర్శనీయం అని, విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రజల భద్రత పట్ల ఇలాంటి నిబద్ధతతో పనిచేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ అవినాష్ మహంతి గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శివ కుమార్ చర్య సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల యొక్క పౌర-కేంద్రీకృత సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది.

## లైటింగ్ స్తంభాన్ని ఢీకొట్టిన లారీ : విరిగిన స్తంభం

**మోత్కూరు, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామ ప్రధాన సెంటర్‌లో మితిమీరిన అతి వేగంతో వచ్చిన లారీ (నెం: టీ ఎన్ 18 ఏఎఫ్ 0959) అదుపుతప్పి సెంటర్ లో ఉన్న లైటింగ్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏలాంటి ప్రాణ నష్టం జరగకపోయినా, లైటింగ్ స్తంభం పూర్తిగా విరిగిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 25 రాత్రి సుమారు 10 గంటల సమయంలో, ఓవర్ స్పీడ్‌తో వస్తున్న లారీ డ్రైవర్ రోడ్డుకు అడ్డంగా ఉన్న లైటింగ్ స్తంభాన్ని గమనించకుండా వెళ్లి బలంగా




ఢీకొట్టాడు. ఢీకొన్న తర్వాత లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బారీ గేట్లను గుద్దుకుంటూ ముందుకు వెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గమనించి లారీని ఆపి పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, రాత్రి సమయం కావడంతో లారీ డ్రైవర్ వేగంగా లారీని నడుపుతూ వారి నుంచి తప్పించుకున్నాడు. ప్రమాదం జరిగిన తర్వాత పారిపోతున్న లారీ, దాచారం సమీపంలోని పత్తి మిల్లు దాటడానికి కొద్ది దూరంలో టైర్ పంక్చర్ అయ్యింది. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలైన లారీ డ్రైవర్, దొరికిపోతానేమోనన్న భయంతో పంక్చరైన వెంటనే లారీని అక్కడే వదిలేసి పరారైనట్లు స్థానికులు తెలిపారు. లైటింగ్ స్తంభం పూర్తిగా విరిగిపోవడానికి కారణమైన లారీ డ్రైవర్ గాయాలపాలవ్వడం వల్లే పారిపోయే ప్రయత్నం చేశాడని వారు పేర్కొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183



## చిన్నారినీ ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

**మోత్కూరు, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బుర్ర కృష్ణవేణిబి నర్సయ్య దంపతుల కుమార్తె కృతిక నూతన పట్టు వస్త్రాలంకరణ ఆదివారం నాడు స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగింది. చిన్నారి కృతిక ను బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆశీర్వదించారు.ఆయన వెంట స్థానికులు బుర్ర కృష్ణ, రమేష్, శ్రీనివాస్, నర్సయ్య, ప్రకాష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాన్ కీ బాత్ వీక్షించిన భాజపా నాయకులు

**మోత్కూరు, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న 127 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పట్టణ భాజపా నాయకులు ఆదివారం నాడు బూత్ నెంబర్ 7 (పద్మశాలి కాలనీలోని ) ఆ పార్టీ బూత్ అధ్యక్షుడు మేరీ శ్రీనివాస్ నివాసంలో వీక్షించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ మాట్లాడుతూ భారతదేశ గొప్ప గిరిజన నాయకులైన కొమరం భీమ్, నిజాం నిరంకుశత్వాన్ని వంచించినట్టువంటి సర్దార్



వల్లభాయ్ పటేల్ మహనీయుల త్యాగాలను ప్రజలకు వివరించినట్లు పట్టణ భాజపా అధ్యక్షురాలు చాడా మంజులా రెడ్డి అన్నారు. అదేవిధంగా భారత సైనికుల స్థైర్యా ధైర్య సాహసాల వలన ఆపరేషన్ సింధు విజయవంతమైందని నరేంద్ర మోడీ కొనియాడినట్లు మంజుల పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జున రెడ్డి ,జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము, గారు పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే సామేల్ మోత్కూరు రాక

**మోత్కూరు, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని దత్తప్పగూడెంలో ఈ నెల 27 ఉదయం 10:30 గం..అనాజిపురంలో 11 : 00 గం.. దాచారం గ్రామాలలో 11:30 గంటలకు కాటన్ కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కార్యక్రమాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**మోత్కూరు, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణానికి చెందిన కళ్లెం అరుణబిబి నర్సయ్య గౌడ్ కనిష్ట పుత్రిక ఆకాంక్ష బి గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన గడ్డ మీది రేణుక బి దశరథ గౌడ్ ద్వితీయ పుత్రుడు నరేష్ గౌడ్ వివాహం ఆత్మకూరు ( ఎం )



ఖపురాయపల్లి గ్రామంలోని ఎస్.ఆర్. గార్డెన్ లో ఆదివారం జరిగింది. ఈ నూతన వధూవరులను రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మి నర్సిం హ్మా రెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెగోని రామచంద్రు గౌడ్, మాజీ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, మాజీ ఎంపిటిసి లెంకల వేణు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యని రాజు బండారు వెంకట్ రెడ్డి, బి సుమయ్య, కురిమిళ్ళ రాములు, సురిగిల దశరథ తదితరులు ఉన్నారు.

## సుజాత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న పోలేపల్లి సుజాత ఇటీవల ట్రాక్టర్ ఢీకొట్టడంతో మరణించారు. వారి కుటుంబాన్ని వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో 25వేల రూపాయలు, నాగారం 13వేల రూపాయలు, గొల్లేపల్లి 7500 నెమలీ కాలువ 3000 రూపాయలు ఎం.ఎల్.హెచ్.పి 1500 రూపాయలు మొత్తం 50వేల రూపాయలు పోలేపల్లి సుజాత కుమారులకు ఆదివారం దశదినకర్మ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కట్పల్లి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలకు భారీగా నిధులు మంజూరు చేయించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

**ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు..**

**మొత్తం 37 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు**

**కోరుట్ల, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గల కోరుట్ల. మెట్ పల్లి మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నిధులు మంజూరు చేయాలని కోరుతూ పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుఐడిఎఫ్ పథకంలో భాగంగా ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా రెండు మున్సిపాలిటీలకు 37కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని జువ్వాడి నర్సింగరావు తెలిపారు వార్డుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీలకు భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని మున్సిపాలిటీలోని వార్డులలో ఏ సమస్య ఉన్నా ఇట్టి నిధుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ సమస్యలపై పలుమార్లు అధికారులతో చర్చించి దానికి అనుగుణంగా మున్సిపాలిటీలకు నిధులు మంజూరు



చేయడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో కూడా పూర్తిగా విఫలమైందన్నారు కోరుట్ల మున్సిపాలిటీలో కేవలం 80 ఇండ్లు మాత్రమే నిర్మించి అవి కూడా వారి కార్యకర్తలకే కేటాయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 3000 ఇందిరమ్మ ఇండ్లకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గడిచిన 20 నెలల వివదిలో సుమారు 5 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రిలో చేరి వైద్య నిమిత్తం ఖర్చయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయని ద్వారా అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.

# నిరుపేద కళ్ళల్లో వెలుగు నింపిన చెన్నూర్ లయన్స్ క్లబ్

**- చెన్నూరు లయన్స్ క్లబ్ సేవలు అమోఘం ముఖ్య అతిథి పట్టణ సిఐ పోలినేను దేవేందర్ రావు**

**చెన్నూర్, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం 24 అక్టోబర్ 2025 శుక్రవారం రోజున, పడమటింటి కృష్ణమూర్తి కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చెన్నూరు పట్టణ సిఐ పోలనేని దేవేందర్ రావు మాట్లాడుతూ... చెన్నూర్ లయన్స్ క్లబ్ నిరుపేదలకు అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఈ శిబిరానికి 102 మంది హాజరు కాగా తమ పేరు నమోదు నమోదు చేసి బీపీ షుగర్ కంటి పరీక్షల అనంతరం 85 మంది అర్హత సాధించినట్లుగా రేకుర్తి ప్రతినిధి ప్రభాకర్ చెన్నూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు జాడి తిరుపతి తెలిపారు. మొదటి విడతగా 42 మందిని శుక్రవారం రోజున రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించడం జరిగింది. అని అందులో 37 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్ చేసుకొని ఈరోజు తిరిగి చెన్నూర్‌కి రావడం జరిగింది. ఈ





సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నూర్ లయన్స్ అధ్యక్షులు జాడి తిరుపతి పేషెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. వారి క్షేమ సమాచారం తెలుసుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు వాడుతూ కంటినీ జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. నవంబర్ ఒకటో తారీఖు రోజు తప్పకుండా రేకుర్తికి వెళ్లి డాక్టర్ సూచన మేరకు నడుచుకోమని పేషెంట్స్ కి తగ్గ జాగ్రత్తలు చెప్పారు. రెండవ విడతలో మరో 40 మందికి పైగా కంటి ఆపరేషన్ల కోసం సోమవారం రోజున ఉదయం 10 గంటలకు రేకుర్తి కంటి దవఖానకు పంపించడం జరుగుతుంది. అని తెలియజేశారు. రిసీ వింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీకి సహకరించిన లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, కార్యదర్శి లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ బెల్లంపల్లి నాగరాజాగౌడ్, లయన్ కట్ట సదానందం, సౌడం కిరణ్, వారి వెంట వెళ్లి వచ్చిన వాలంటీర్లు తదితరులు పాలుగోన్నారు.

# మన్ కీ బాత్‌లో జాతీయ ఏకత, స్వాభిమాన సందేశం

**- మోడీ ప్రసంగం ప్రేరణాత్మకం**

**మైలర్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
అత్తాపూర్ డివిజన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని థీమ్ విస్తా అపార్ట్‌మెంట్స్, హైదర్‌గూడ (బూత్ నెం. 243)లో ఆర్.ఎస్.ఎస్. సీనియర్ నాయకులు పెంటల సుధాకర్ రెడ్డి స్వామి గారి నివాసంలో కుటుంబ సభ్యులు మరియు అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి వీక్షించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రజలు పండుగలను ఉల్లాసంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల దేశం దీపావళి మరియు ఛత్ పండుగలను ఆహ్లాదంగా జరుపుకుందని, ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచిందని తెలిపారు.

జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలు సంతోషంగా దీపావళి జరుపుకున్నారని, స్వదేశీ వస్తువుల వినియోగంలో దేశ ప్రజలు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం పాట 150వ వసంతాలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు.

ప్రధానమంత్రి మోడీ ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతిని అక్టోబర్ 31, 2025న ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పటేల్ నిజాం నిరంకుశ పాలనకు



ముగింపు పలికి తెలంగాణ విమోచనకు మార్గం సుగమం చేశారని గుర్తుచేశారు. అలాగే కొమరం భీమ్ నిజాం రాజాకర్లతో చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాల కోసం వందే మాతరం గీతంతో సంబంధిత కార్యక్రమాలు విస్తృతంగా జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాధ విజయ్ కుమార్, కొలన్ వరదరాజు రెడ్డి స్వామి, అత్తాపూర్ డివిజన్ బీజేపీ సెక్రటరీ మ్యాడం రాము, బబితా, రిషిత్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిట్టోని కుంటలో మంచినీటి బావికి రింగులు వేయించడానికి ఎమ్మెల్యే సామేల్ చొరవ చూపాలి

**మోత్కూరు, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉన్నందున మండలంలోని పాలడుగు ఆవాస గ్రామమైన జిట్టోని కుంట మంచినీటి బావికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ చూపి రింగులు వేయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. జిట్టోనికుంట మంచినీటిబావిలో కలుషితమవుతున్నందున తక్షణమే ఈ మంచినీటి బావికి రింగులు వేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నాడు సిపిఎం "పాలడుగు" గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వెంకట నర్సు మాట్లాడుతూ జిట్టోనికుంటలో. ఉన్నటువంటి మంచినీటి బావిలో ఇటీవల వర్షాలు కురుస్తున్నందున కలుషిత నీరు ఈ బావిలో చేరి ప్రజలకు దాహార్తి తీర్చే ఈ నీటి ద్వారా ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని ఆవేద వ్యక్తం చేశారు. పాలడుగు గ్రామానికి మంచినీటి కోసం జిట్టోని కుంటకు సమీపంలో మంచినీటి బావి ఉండటంతో వర్షాలు వచ్చినప్పుడు కుంటలు నిండి కలుషిత మూసీనీరు బావిలోకి చేరుతున్నాయని, ఈ విషయాన్ని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పల్లెనిద్రలో భాగంగా పాలడుగు గ్రామానికి వచ్చిన సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు సమస్యను విన్న వించగా సభలోనే రింగులు వేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ తదుపరి పలుమార్లు నాటి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన బావికి రింగులు వేయించడంలో విఫలమైయ్యారని ఆరోపించారు.

కలుషిత మూషినీటితో ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే సామేల్ చొరవచూపి జిట్టోనికుంట ఉన్నటువంటి మంచినీటి బావికి రింగులు వేయించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, స్థానిక నాయకులు దడిపల్లి సైదులు, వడ్డేపల్లి లక్ష్మణ్,విజయందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కొయ్యలగూడెంలో ప్రకృతి రంగుల అద్దకాన్ని పరిశీలిస్తున్న నార్వే దేశీయుడు లాస్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి బింతే

# హస్త కళలను పరిశీలించిన నార్వే దేశీయుడు

**చౌటుప్పల్,అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):** ప్రకృతి రంగుల చేనేత వస్త్రాలు, ప్రాచీన హస్తకళలు, వెదురుతో తయారుచేసిన వస్తువులు అద్భుతంగా ఉన్నాయని నార్వేకి చెందిన లార్స్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి బింటే ప్రశంసించారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలో జాతీయ పురస్కార గ్రహీత దుద్యాల శంకర్ ఇంటిని సందర్శించారు. ప్రకృతి నుంచి సేకరించిన మూలికలతో వస్త్రాలకు రంగులు అద్దే ప్రక్రియను, మగ్గంపై వస్త్రాలను నేసే విధానాన్ని వారు పరిశీలించారు. దండు మల్కాపురంలోని టెక్స్టైల్ పార్కులో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి నెలకొల్పిన హస్తకళల వర్క్ షాప్ మినీ క్రాఫ్స్ ను సందర్శించారు. ప్రాచీన చేనేత హస్తకళలైన బాతిక్ బ్లాకు స్క్రీన్ టై అండ్ డై పద్ధతుల్లో నేటి తరానికి అనుగుణంగా తయారు చేస్తున్న కాటన్ వస్త్రాలను పరిశీలించారు. మరుగున పడిపోతున్న ప్రాచీన కళలను వెలికి తీసి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్న కృష్ణమూర్తిని వారు అభినందించారు. వెదురుతో ఇళ్లను నిర్మించడంతోపాటు వివిధ రకాలుగా కళాకారుడు శ్రవణ్ తయారుచేసిన వినిమయ వస్తువులను వారు పరిశీలించారు. ప్రకృతికి నష్టం కలిగించకుండా చెట్లను నరకకుండా వెదురుతో నిత్యవసర వస్తువులు కళాఖండాలు సృష్టిస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్న శ్రవన్ ను వారు అభినందించారు.





మల్కాపురంలో ప్రాచీన హస్తకళల వస్త్రాలను పరిశీలిస్తున్న నార్వే దేశీయుడు



మల్కాపురంలో వెదురుతో తయారుచేసిన వస్తువులను పరిశీలిస్తున్న నార్వేదేశీయుడు




# సర్కారు నిర్లక్ష్యం రైతన్నకు శాపం!

**రైతు బిడ్డ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన.**

**అకాల వర్షంతో రైతన్నలు ఆగమాగం.**

**సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని ప్రభుత్వం.**

**యాదాద్రి జిల్లాలో శుక్రవారం రాత్రి పలు చోట్ల భారీ వర్షం.**

**కొనుగోళ్లకు ముందే తడిసిన ధాన్యం ఆందోళనలో రైతులు.**

**నీట మునిగిన ఐకేపీ కేంద్రాల్లోని ధాన్యం**

**గుండాల, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):** కొనుగోళ్లు ప్రారంభించకపోవడంపై అన్నదాతల ఆగ్రహం యాదాద్రి జిల్లాలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఐకేపీ కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతమని ఆవేదన వ్యక్తంచేశారు.

కొనుగోళ్లకు ముందే ధాన్యం నీటమునగడంతో రైతుల ఆవేదన వర్ణనాతీతంగా ఉంది.గుండాల మండంలోని సుద్దాల గ్రామములోని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం రాసులు తడిసిముద్దయ్యాయి. అలాగే గుండాల మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం నీట మునిగింది. సుద్దాల వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. ధాన్యం కుప్పల ఆరబెట్టడం ఇబ్బందిగా ఉంది కనీసం అరబెట్టేందుకు కూడా వీలు లేకుండా ధాన్యం కుప్పల వద్ద నీరు నిలిచింది. పలు గ్రామాల్లో వరి, పంటలు నీటి మునిగాయి.

గుండాలలో కురుస్తున్న వర్షానికి గ్రామం నీట మునిగింది. గ్రామంలోని వీధులన్నీ జలమయం కావడంతో గ్రామస్తులు తెల్లవార్లు జాగారం చేశారు.వర్షంవల్ల నష్టం వడ్లు తడిసి న సందర్భంగా రైతులు కొనుగోల్లా కోసం ఎదురుచూస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.





# భువనగిరి పట్టణంలో బొమ్మాయిపల్లి ఐకెపి సెంటర్ ప్రారంభించాలి

**భువనగిరి పట్టణంలో మున్సిపల్ పరిధిలోని పల్లి రైల్వేస్టేషన్ వద్ద ఐకెపి సెంటర్‌ని ప్రారంభించాలి**

**సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ**

**భువనగిరి,అక్టోబర్ 26(వార్తావేదికసూర్య):** భువనగిరి పట్టణంలోని 11వ వార్డు రైల్వే స్టేషన్ వద్ద ఐకెపి సెంటర్ ని ప్రారంభించాలని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టి పల్లి అనురాధ డిమాండ్ చేశారు రైతులు 20 రోజుల నుండి ఐకెపి సెంటర్ వద్ద రైల్వే స్టేషన్ దగ్గర వడ్లను ఆరబోసుకొని 20 రోజులు అవుతున్న అధికారులు గానీ కలెక్టర్ గానీ రైతుల ధాన్యం గురించి పట్టించుకోవడం లేదు మ్యాచ్ చూడు 14 రావాలని గతంలో మ్యాచ్ చూడు 20 పైన వచ్చిన కొనుగోలు ధాన్యాన్ని కొనుగోలు చేసినారు ఇప్పుడు 14 వచ్చేవరకు ఆరబెట్టాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు ఈ అడపా తడప వర్షాల వలన ఎప్పుడు వర్షం వస్తుందో ఎప్పుడు ఎండ కొడుతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు 20 రోజుల నుండి రోజు కూలీలతో పాటు మేము కుటుంబ సభ్యులతో సహా ఆరబెట్టడం ఎండబెట్టడం ధాన్యాన్ని రాశులు పోసి అధికారులు ఎప్పుడు వచ్చి తూకం చేస్తారని ఎదురు చూస్తున్నాం రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను సకాలంలో కొని వారికి మాట ఇచ్చిన ప్రకారము మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ తో కలిపి ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారు రెండు రోజులలో ధాన్యాన్ని కొనుగోలు చేయని పక్షంలో ధాన్యాన్ని అంతా కలెక్టర్ ఆఫీస్‌కి తీసుకుని వస్తామని బట్టు అనురాధ అన్నారు చుట్టుపక్కల గ్రామాలలో అక్కడక్కడ ఐకేపీ సెంటర్లు ప్రారంభించి ప్రభుత్వం ఖరీదు చేస్తున్నట్లుగా పేపర్ల వార్త వరకే పరిమితం జరుగుతున్నది కానీ బోనగిరి మున్సిపాలిటీ ఏరియాలోని రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్‌ని వెంటనే ప్రారంభించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయా కృష్ణ పట్టణ కార్యవర్గ సభ్యులు బందల ఎల్లయ్య వనంరాజు కల్లూరి నాగమణి పట్టణ కమిటీ సభ్యులు వోల్దాస్ అంజయ్య పర్వత్ బాలకృష్ణ బండి రవి కడారి సత్యనారాయణ చిలుకూరి దానిరెడ్డి లక్ష్మారెడ్డి పర్వత్ కవిత బండి చంద్రకళ గంజి అండాలు తుమ్మ కమలమ్మ జిట్ట స్వర్ణలత రైతులు పాల్గొన్నారు.



# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన ఇప్పలపల్లి స్వామి కుమారుడి పెళ్లి రిసెప్షన్కు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన కోళ్ల కిషన్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన జంగిలి నరసింహ కుమారుడి పెళ్లి రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఉత్తటూరు మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, పల్లివాడ మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి లింగయ్య, ఉత్త టూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు, నాయకులు అవనిగంటి నరసింహ, ఆవుల శ్రీధర్, బొలుగుల కృష్ణ ,నల్ల సైదులు, పోతుల స్వామి ,కళ్లెం స్వామి, మంద ఉదయ్ ,కర్రె శీను ,మేడి రాజు ,పొనుగోటి శ్రీనివాసరావు, కోళ్ల లక్ష్మణ్, లింగస్వామి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి


**- రామన్నపేట బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ నకరికంటి నరేష్**



**రామన్నపేట, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రం నుండి దుబ్బాక అమ్మలబోలు కు వెళ్లే రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రామన్నపేట బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ నకరికంటి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు మార్గంలో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మర మత్తులు చేపట్టాలని కోరారు. మండల వ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు

# అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేశం గౌడ్ నియామకం

**రామన్నపేట, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):** అఖిలభారత గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు .అఖిల భారత గౌడ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెద్దలు మిద్దెల మల్లేశం గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిలభారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మల్లం వెంకటేష్ గౌడ్ ను నియమించారు ఈ సందర్భంగా మల్ల వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ సంఘం



యొక్క బలుపితానికి కులం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు నియామకానికి సహకరించిన పెద్దలకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపినాధన్ కట్టేకోలా , రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా చిత్తలూరి పద్మజా గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, పండాల దశరథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

**యాదాద్రి భువనగిరి:** యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

**నల్లగొండ :** చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# ఈనెల 29న కలెక్టరేట్ ముట్టడి


### బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్



**నల్లగొండ,అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):** విద్యార్థుల ఫీజ్ రీయాంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడిదల చేయలని డిమాండ్ చెస్తు రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు ఈనెల 29 బుధవారం రోజున చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ను నల్గొండ జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ బిఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

# వివాహా మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
ఆదివారం నాడు చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికీ చెందిన కాట్ల అంకులమ్మ పెద్ద మారయ్య గార్ల కుమార్తె (అంజలి సాయికిరణ్) ల వివాహా మహొూత్సవ కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మన్ జాల



నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటయ్య, డైరెక్టర్ అంకుల్, బాలగోని నిరంజన్, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిమడుగు కృష్ణ, జూలూరి మహేష్, సుగూరి వెంకటయ్య, బాలు నాయక్, నలగంటి యాదయ్య, సుగూరి అంజి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

### ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎదుళ్ల ఎల్లయ్య మాదిగ

**దేవరకొండ, అక్టోబర్ 26(వార్త వేదిక సూర్య):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నవంబర్ 1వ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని తేదీ 27.10.2025 ఉదయం 10.00 గంటలకు కొండమల్లేపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ హాజరవుతున్నారు. కావున ప్రతి గ్రామం నుండి పదిమందికి తగ్గకుండా సమావేశంలో పాల్గొని ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేయగలరు.



# నిరుపేద విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం

**నాంపల్లి, అక్టోబర్ 26(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని SC కాలనీకి చెందిన అందుగుల సైదమ్మ,వెంకటయ్య దంపతుల రెండో కుమార్తె తేజశ్రీ నీట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితం సాధించి రామగుండం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో



MBBS సీటు సాధించింది.కళాశాలలో ఫీజు చెల్లించలేక కూలి పనులకు వెళుతుంది. తేజశ్రీ అక్క ప్రవళిక కూడా మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో MBBS నాలుగవ సంవత్సరం చదువుతుంది. చదువులో ముందంజలో ఉన్న తేజశ్రీ,ప్రవళిక చదువులు కొనసాగించడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతూ చండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ని చదువుల ఆర్థిక సహకారం కోసం సంప్రదించడం జరిగింది. స్ఫూర్తి ఫౌండేషన్, హైదరాబాద్ స్థాపకులు శ్రీవ్యాల్ వీరి కుటుంబ ఆర్థిక ఇబ్బందులను, చదువుల పరిస్థితిని గురిజ మహేష్ వివరించగా స్ఫూర్తి ఫౌండేషన్ శ్రీవ్యాల్ గారు వీరి చదువుల సహకారం కోసం 82,000 అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త గురిజ మహేష్ మాట్లాడుతూ పేదరికం కారణంగా %వీదీదీూ, ××ు% లాంటి ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఎవరైనా ఉంటే ఆర్థిక సహాయం కోసం తన ఫోన్ నెంబర్ 9182498463 ని సంప్రదించాలని కోరారు, ప్రతిభగల పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ప్రభుత్వ ఉపాధ్యాయులు గురిజ మహేష్, అందుగుల సైదమ్మ, వెంకటయ్య ప్రవళిక, తేజశ్రీ పాల్గొన్నారు.

# నవంబర్ 08 న రామన్నపేటలో జరిగే CITU జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### కల్లూరి మల్లేశం CITU జిల్లా కార్యదర్శి

**చౌటుప్పల్ రూరల్, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
నవంబర్ 08న రామన్నపేటలో జరిగే CITU జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున చౌటుప్పల్ మండలం, మల్కాపురం ఇండస్ట్రియల్ పార్కులో శ్రీ ఆందోల్ మైసమ్మ మినీ గూడ్స్ డ్రైవర్ సెండ్ వర్కర్స్ యూనియన్(CITU) జనరల్ బాడీ సమావేశం టాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా తో కలిసి మాట్లాడుతూ ఐక్యత - పోరాటం నినాదంతో ఆవిర్భవించిన CITU అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం అని తెలియజేశారు. నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ కార్మికులకు నష్టం కలిగించే నూతన మోటర్ వాహన చట్టం 2019ని తీసుకువచ్చిందని ఫలితంగా రవాణా రంగం నుంచి బలవంతంగా కార్మికులు నెట్టివేయబడతారని పాత కాలం పద్ధతిలో యజమాన్యాల పరిధిలో పనిచేసే కార్మికులుగా మిగిలిపోతారని తెలియజేశారు.మరోవైపు రోడ్డు ప్రమాదాల నివారణ పేరుతో రోడ్ ప్రమాదం జరిగిన సందర్భంగా ప్రమాద స్థలంలో డ్రైవర్ లేకుండా వెళ్లకూడదు అనే పేరుతో హిట్ అండ్ రన్ పేరుతో డ్రైవర్లను కఠినంగా శిక్షించే విధంగా భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 106 (1) (2) చట్టాన్ని తీసుకువచ్చి డ్రైవర్లను 7 లక్షల జరిమానా 10 సంవత్సరాల జైలు శిక్షను వేధించే విధంగా చట్టం తెచ్చిందని దీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు కార్మికుల పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేస్తుందని మోడీ



ప్రభుత్వాన్ని విమర్శించారు. 8 గంటల కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలు చేస్తూ లేబర్ కోడుల్లో పొందుపరిచారని రాష్ట్ర ప్రభుత్వం దానికి మద్దతుగా 282 జీవోను తీసుకొచ్చి 10 గంటల వరకు పని చేయాలని కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడం కోసం ,కార్మికుల సమస్యలు చర్చించడం కోసం ,భవిష్యత్ పోరాటాల నిర్వహణ కోసం నవంబర్ 08 న రామన్నపేట లో జరిగే సిఐటియు జిల్లా మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నకంటి దేవయ్య , ట్రాన్స్పోర్ట్ నాయకులు స్వామి గౌడ్ జావిద్ ,స్థానిక యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు యాదగిరి లింగస్వామి నాయకులు గురువయ్య మహబూబ్, సురేందర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.





# అట్టడుగు జాతుల్లోని ఉద్యమ సూరీడు ఎర్రయ్య

### ఖాజీరామారానికి ఉద్యమ పాఠాలు నేర్పినదే ఆయన
### సమీప గ్రామాల్లోని ఆనవాళ్లు ఇప్పటికీ ఆ చైతన్యమే
### సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నల్లగొండ,అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
అన్ని వర్గాల వారికి అండగా ఉండే కమ్యూనిస్టులో ఖాజీరామారం, అల్లిగూడెం గ్రామాలను వేదికగా చేసుకోని అనాడు అట్టడుగు వర్గాల్లోంచి పుట్టిన ఉద్యమ సూరీడే రుద్రాక్షి ఎర్రయ్య అని



సీపీఎం జిల్లా ప్రదాన కార్యదర్శి తుమ్మల వీరా రెడ్డి అన్నారు. నల్లగొండ మండలంలోని ఖాజీరామారం ఎక్స్ రోడ్డులో ఆదివారం ఎర్రయ్య విగ్రహ ప్రతిష్టాపనకై చేపట్టిన శంఖుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మొదటగా ఎర్రయ్య స్థూపం వద్ద నివాలులు అర్పించిన అనంతరం శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 90 దశకంలో అట్టడుగు వర్గాల్లో పుట్టిన ఎర్రయ్య పెద్దగా చదువుకోనప్పటికి ఉద్యమ పాఠాలు నేర్చుకొని ఖాజీరామారం, అల్లిగూడెం, తానే దారు పల్లి గ్రామాల్లో



ఉద్యమాన్ని నెలకొల్పి సర్పంచ్గా గెలుపొంది ప్రతి పేద వాడిని గుర్తించి ప్రత్యేకంగా ఒక కొత్త కాలనీ ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణం చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలవటం ఆదర్శనీయమన్నారు. ఇప్పటికీ ఇక్కడి గ్రామాల ప్రజలు ఆయన్ను మర్చిపోకుండా ఆయన విగ్రహస్థాపనకు ముందుకు రావటం హర్షనీయమన్నారు. నాడు కమ్యూనిస్టు ఎదుగుదల చూడలేక కొందరు కాంగ్రెస్ గుండాలు నకిలీ నక్సలైట్లతో చేతులు కలిపి దారుణంగా హత్య గావించటం అప్పట్లో చర్చనీయాంశమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య,



చింతపల్లి బయ్యన్న, గౌడ హాస్టల్ అధ్యక్షుడు సుంకరి వెంకటేశ్వర్లు, రుద్రాక్షి రామచంద్రు, యాదయ్య, పాలకూరి యాదయ్య, బూర జానయ్య, నకిరేకంటి జానయ్య, పేరం రామస్వామి, రుద్రాక్షి దుర్గయ్య, నకిరేకంటి శ్రీనివాస్, దొనకొండ రవికుమార్, కొండూరు రమేష్, గోలి శ్రవణ్ కుమార్, రుద్రాక్షి శ్రీనివాస్, జ్యోతిలసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి విరాళం అందించిన జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి, తిలక్ రెడ్డి



**దేవరకొండ, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ మండలంలోని గాజినగర్ ఉమ్మడి పంచాయతీ అయిన చింతచెట్టుతండా గ్రామంలో ఆదివారం నాడు 2023 శాసన సభ ఎన్నికల్లో ఆ గ్రామ ప్రజలు మా ఊరి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రహరీగోడ కట్టాలని కోరడం జరిగింది.

నాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వ స్వామి ఆలయం ప్రహరీగోడ కొరకు 5,60,000 రూ,, అక్షరాల ఐదు లక్షల అరవై వేల రూపాయలు విరాళం అందించి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన మనసున్న మహా నాయకుడు నాయకులు జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లు అనంతరం ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ నాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు మా ఉరికి వచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రహరీగోడ కొరకు ఐదు లక్షల అరవై వేల రూపాయలు విరాళం అందించి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జాలే బ్రదర్స్ నర సింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలుపుతూ వారిపై వారి కుటుంబ సభ్యులపైన ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో అమ్మిలాల్, దాస్య, శ్రీను నాయక్, రవి, హరిసింగ్, సూర్య, శాంత్య, బావోజి, హేమానాయక్, రవి, దత్త, మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షులుగా బి.యాదయ్య ప్రధాన కార్యదర్శిగా యాకోబ్ నాయక్ ఎన్నిక

**నల్లగొండ,అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా నూతన కమిటీని శనివారం స్థానిక స్టే ఇన్ హెూటల్లో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా బి యాదయ్య విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోలర్ నల్గొండ, ప్రధాన కార్యదర్శిగా వి యాకుబ్ నాయక్ ఎంపీడీవో నల్గొండ, ఉపాధ్యక్షులుగా జె కాసిం, డిప్యూటీ ఈ ఈ ఇరిగేషన్,ఎండి మహమ్మద్ అలీ,అసిస్టెంట్ రిజిస్టర్ నల్గొండ జ్యోతిలక్ష్మి ఎంపీడీవో శాలిగౌరారం, జాయింట్ సెక్రటరీలుగా ఎండి అనీఫ్, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్, కే వెంకయ్య డిపిఓ నల్గొండ, ప్రచార కార్యదర్శిగా ఏ మాధవరెడ్డి ఎంపీ ఓ చండూర్, పబ్లిసిటీ కార్యదర్శిగా ఎం చెన్నకేశవులు, డిప్యూటీఈ ఈ పిఆర్ నల్గొండ. కల్చరల్ సెక్రటరీగా వి శివకుమార్ రిజిస్టర్ నల్గొండ. ఈసీ మెంబర్ గా అమరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఈ మేరకు నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ అందజేశారు. అలాగే నూతన అధ్యక్షుడు యాదయ్య అసోసియేట్ అధ్యక్షునిగా బి అమరేందర్ గౌడ్ ట్రెజరర్ గా సందీప్ రేడ్డి ల ను నియమించారు. ఈ కార్యక్రమంలో టిజిఓస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఏ ఏ సత్యనారాయణ సత్యనారాయణ సత్యనారాయణ, రాష్ట్ర ట్రెజరర్ మంద ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావిరాల శ్రీనివాసమూర్తి జిల్లాకు చెందిన గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.






## జనగామ జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఏర్పాటు

**జనగామ, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**

జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం స్థానిక ఎన్ ఎమ్ ఆర్ గార్డెన్స్ లో బీసీ జేఏసీ వివిధ కుల సంఘాలతో సమావేశం బిసి సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసి నూతన స్టీరింగ్ కమిటీ ఏర్పాటుకు చర్చించింది, ఈ సమావేశంలో అడక్ కమిటీ చైర్మన్ సెవెల్లి సంపత్, వైస్ చైర్మన్ ధర్మపురి శ్రీనివాస్, సలహాదారులు డా కల్నల్ బిక్షపతి, కంచ రాములు, ముఖ్య నాయకులు మంగళంపల్లి రాజు, జాయ మల్లేష్, పండుగ హరీష్ ముదిరాజ్, కొత్తపల్లి అభినాష్, సింగిరి ప్రశాంత్ యాదవ్ లు మాట్లాడుతూ జనగామ జిల్లా బీసీ జేఏసీ  తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలకు దిక్సూచిగా ఈ కమిటీ పని చేయబోతోందని తెలిపారు. ఈ సమావేశంలో 20కి పైగా బిసి. కుల సంఘాలు పాల్గొనగా ప్రతీ కుల సంఘం నుండి ఒక ప్రతినిధిని జిల్లా బీసీ జేఏసీ స్టీరింగ్ కమిటీలో భాగస్వామ్యం కల్పించారు. రాబోయే రోజుల్లో స్టీరింగ్ కమిటీ నిర్ణయం మేరకు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

### ఆర్ జి వి. ఎం జాతీయ ఉపాధ్యక్షుడు

## శ్రీకాంత్ రాజ్‌కి సన్మానం...

**మోత్కూరు, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**

రాహుల్ గాంధీ విచార్ మంచ్ స్వచ్ఛంద సంస్థ జాతీయ ఉపాధ్యక్షులుగా తాడోజు శ్రీకాంత్ రాజ్,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా తాడోజు వాణి లు ఇటీవల  నియామకం కావడంతో మోత్కూరు  మున్సిపల్ కేంద్రానికి చెందిన పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ వార్డు సభ్యులు బుంగపట్ల యాకయ్య



రాజ్యలక్ష్మి దంపతులు ఆదివారం హైదరాబాద్ (రామంతాపూర్) లోని వారి నివాసంలో స్వయంగా కలిసి ఓ మొక్కను అందజేసి,శాలువా కప్పి సన్మానించారు.గత 15 ఏళ్లుగా ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ విహార్ మంచ్ లో ఉన్నత స్థానం కల్పించడం పట్ల యాకయ్య దంపతులు అభినందనలు తెలిపారు. భవిష్యత్ ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రాజ్ దంపతులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేర్చనున్నట్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

## బీఆర్ఎస్-కాంగ్రెస్ పోటీ హెూరాహెూరీ

**మైలర్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతోంది. స్థానిక ప్రజలు ఈ పోటీని "లేడీ వర్సెస్ కేడీ"గా పేర్కొంటూ తర్జనభర్జన పడుతుండగా, చివరకు ఎక్కువమంది ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ వైపు మొగ్గు చూపుతున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ఎన్నికల్లో విజయం సాధించేందుకు భారత రాష్ట్ర సమితి శ్రేణులు ప్రతి బూత్ స్థాయిలో బలమైన ప్రచారం చేశారు . ఆదివారం  షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని మణికొండ ప్రాంతంలో పార్టీ కార్యకర్తలు భారీగా బృహత్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

బూత్ 24లో నాయకులు జిషాన్, అజయ్, రూపా, బిందు, అశోక్, రవి,



సాగర్, శ్రీకాంత్, రమేష్  బూత్ 25లో రవి, దాస్, ఆసిఫ్, ఇబ్రహీం, గుట్టమేది నరేందర్, షేక్ ఆరీఫ్, కిరణ్, బాబురావుబీ బూత్ 26లో అంకమ్మ, జ్యోతి, పుష్ప, రాధిక, స్వప్న, వాసవి, వసంత్‌తో పాటు నాయకులు ప్రభు, దేవి ప్రియా  అలాగే బూత్ 29లో వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్ లతో పాటు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి, శకీలా రెడ్డి పాల్గొన్నారు. బూత్ 30లో వెంకటయ్య, మల్లేష్, యాది రావు, రత్నం, మొగిలి, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి, నవీన్ ఆలస్యం, శ్రీకాంత్ ఏరుపుల, బొడ్డు శ్రీధర్  ఈ ప్రచార కార్యక్రమాల సమన్వయం మరియు బాధ్యతలను మణికొండ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ నిర్వహించారు.

# సూర్యాపేటలో శ్రీ ఉమామహేశ్వర వెటర్నరీ మెడికల్ ప్రారంభం

**సూర్యాపేట, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ ఆర్కే బార్ పక్కన శ్రీ ఉమామహేశ్వర వెటర్నరీ మెడికల్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు కలిసి నిర్వహించారు.

ప్రొప్రైటర్ కొండూరి మహేష్ మాట్లాడుతూ"జంతువుల ఆరోగ్య పరిరక్షణ కోసం సురక్షితమైన వ్యాక్సిన్లు, అవసరమైన మందులు, మరియు వైద్యసేవలను తక్కువ ధరల్లో అందుబాటులో ఉంచడం మా లక్ష్యం" అన్నారు. అలాగే ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. ఈ మెడికల్‌లో డాగ్స్, పశువులు మరియు ఇతర పెంపుడు జంతువులకు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లు, మందులు మరియు ఆరోగ్య ఉత్పత్తులు లభ్యమవుతాయని తెలిపారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండూరి రామలింగయ్య, కొండూరి పద్మ, బండి సతీష్, బండి దివ్య, అయితరాజు వీరయ్య, హరిబాబు, శ్రీను, నరసయ్య, ఆదాం, తదితరులు పాల్గొని కొత్త వెటర్నరీ మెడికల్ ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పాల్గొన్న వారు కొండూరి మహేష్కు భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు




# దేవరకొండ టి.టి.డి. మండపంలో ముఖ్య కార్యకర్తల సమావేశం...

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయిగారి పైన జరిగిన దాడి చేసిన రాకేష్ కిషోర్‌ని అరెస్ట్ చేయాలి**

**నవంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే భారీనిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయి గారు మీద జరిగిన దాడిని ఖండిస్తూ

**దేవరకొండ, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**

ఎమ్మార్పిఎస్ దేవరకొండ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో దేవరకొండ  ఇన్చార్జ్ బొజ్జ చిన్న మాదిగ  దేవరకొండమాట్లాడుతూ సీజె గవాయి గారి మీద ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం తక్షణమే కేంద్ర ప్రభుత్వం  రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని  నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే నిరసన ప్రదర్శనకు దేవరకొండ పరిధిలోని ప్రతి మండల, గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్  దేవరకొండ నియోజక



వర్గం సీనియర్ నాయకులు, మాతంగి కాశయ్య మాదిగ,జీవ మాదిగ,పులిజాల మల్లేష్ మాదిగ నల్ల సత్యం పులిజాల శేఖర్  పులిజాల కాశయ్య శేఖర్ మాదిగ రవీందర్ మాదిగలు  తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# చలో కరీంనగర్....

# శ్రీనివాసుల ఆత్మీయుల సమ్మేళనం

**కోరుట్ల, అక్టోబర్ 26 (వార్తా వేదిక సూర్య):**

సమాజ సేవ కోసమే శ్రీనివాసుల సంస్థ జీవం పోసుకుందని కోరుట్ల శ్రీనివాసుల ఇంచార్జి శ్రీరాముల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పివిఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్లో జరిగే శ్రీనివాసుల ద్వితీయ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం కు కోరుట్ల నుండి సుమారుగా 200 వరకు శ్రీనివాసులు తరలి వెళ్లారు.

శ్రీనివాస సంస్థ చైర్మన్ ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 28 వాట్సాప్ గ్రూపులో 22 వేల 600 మంది శ్రీనివాసుల పేరుతో గ్రూపును క్రియేట్ చేయడం జరిగిందన్నారు. శ్రీనివాసులు అందరూ ఒకే వేదికపై కలిసి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ను నెలకొల్పుతామన్నారు. ఆధ్యాత్మిక తో పాటు సామాజిక సేవారంగంలో



ముందుకు నడవడం సమాజంలో ప్రతి ఒక్కరికి సహాయం చేయడం లక్ష్యంగా శ్రీనివాసుల సంస్థ పనిచేస్తుందని చెప్పారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేసేందుకు శ్రీనివాసులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

శ్రీనివాసుల ఆధ్వర్యంలో రక్తదానంతో పాటు అన్నదాన కార్యక్రమాలు విద్యార్థులకు విద్య క్రీడా ప్రోత్సాహకాలు, ఆధ్యాత్మిక ఐక్యత, సమాజ హితం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే కోరుట్ల శ్రీనివాసుల బృందం వారు మాట్లాడుతూ శ్రీనివాసులు ఎల్లప్పుడూ రాజకీయ,వ్యాపార,సామాజిక,క్రీడా, దైవత్మిక రంగాలలో ఎల్లప్పుడూ ముందు ఉన్నారని తెలియజేస్తూ..జీవితం ప్రయాణిస్తున్న నావ లాంటిదని అందులో ఎన్ని ఒడి దుడుకులు ఉన్నా మనం చేసే సేవ మాత్రమే భావితరాలకు మార్గదర్శకంగా ఉంటారని తెలియజేయడం జరిగింది.




www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం!

బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ మహా ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపుతోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్–నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా



సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది.

బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది.మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఈసారి బీహార్‌లో ఎవరికీ అనుకూలంగా పరిస్థితి లేదు. అలాగే ఎవరిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారో కూడా చెప్పలేక పోతున్నారు. ఈ దలు రేపటి ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు అన్నది వేచిచూడాలి.

# ఈ దశాబ్దం మోదీదే

ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో



ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. 'భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీదే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే' అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఎలాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

# స్వాతంత్ర్యోద్యమం నేర్పిన పాఠం.. హిందూ ఐక్యత

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మహాత్మా గాంధీపట్ల రాష్ట్రీయ స్వయంసేవక సంఘం దృష్టికోణం గురించి రాజకీయ రంగంలోనూ, విద్యారంగంలోనూ నిరంతరం చర్చ జరుగుతూనే ఉంది. మహాత్మా గాంధీకి, ఆయన ప్రవచించిన గాంధేయవాద దృక్పథానికి భారతీయ సామాజిక జీవనంలోనూ, రాజకీయ జీవనం లోనూ 1920 నుండి ప్రముఖ స్థానం ఉంది.

స్వాతంత్రోద్యమ సందర్భంలో ఆయన అందరి కంటే ఎక్కువ ప్రభావాన్ని చూపించిన, అత్యంత జనాదరణ కలిగిన నాయకుడు. స్వాతంత్ర్యో ద్యమం మీద ఆయన వేసిన ముద్ర చెరగనిది. వలస పాలనలో ఉన్న భారతదేశంలో సిద్ధాంతా లను ఆధారం చేసికొని కాంగ్రెస్ ద్వారా, కాంగ్రెసుకు బయటకూడా అనేక చిన్నా, పెద్దా ఉద్యమాలు ప్రభవించాయి. ఈ ఉద్యమాలన్నిం టికీ, తమదైన ఒక దృక్కోణం ఉంది. ఈ ఉద్యమాల ప్రారంభకుల దృక్పథం, సైద్ధాంతిక మైన గుర్తింపు, కార్యక్రమాలు ఆనాటి సామాజిక, రాజకీయ వాతావరణాలను కొద్దిగానో, గొప్పగానో ప్రభావితం చేశాయి.

ఈ ఉద్యమాలపట్ల, ఈ సంస్థలపట్ల, వాటిని నడిపించిన వ్యక్తులపట్ల మహాత్మా గాంధీకి ఎటు వంటి అభిప్రాయం ఉండేది? అలాగే గాంధీజీపట్ల ఆ ఉద్యమాలకూ, ఆ సంస్థలకూ ఎటువంటి దృక్కోణం ఉండేది? ఇది చాలా ప్రాధాన్యం గల్గిన విషయం.

ఉదాహరణకు డా. భీమ్‌రావు అంబేద్కర్, గాంధీజీల మధ్య సామాజిక, రాజకీయ సమస్యల గురించి సైద్ధాంతిక వివాదాలు, గాంధీజీ ఆర్థిక విధానాలపై, సామాజిక కట్టుబాట్లపై కమ్యూనిస్టు పార్టీ చేసిన సైద్ధాంతికమైన దాడులు, విప్లవకారుల పట్ల గాంధీజీకి సానుభూతి లేకపోవటం, సుభాష్ చంద్రబోస్ రాజకీయ కార్యకలాపాల పట్ల గాంధీజీకి ఉండిన వైముఖ్యం – ఇటువంటి విషయాల మీద అనేక పరిశోధనలు జరిగాయి, వాస్తవాలను వెలికితీశారు.

కానీ, సంఘం– మహాత్మాగాంధీ మధ్య చోటు చేసుకున్న సమ్మతి– అసమ్మతి, సైద్ధాంతికమైన లేదా వ్యావహారికమైన అభి ప్రాయ భేదాలు మొదలైన ప్రశ్నలు ఇప్పటికీ జవాబు దొరక్కుండా ఉండి పోయాయి. స్వాతంత్ర్యానంతరం భారతీయ రాజకీయ రంగంలో జరుగుతున్న సైద్ధాంతిక సంఘర్షణేగాక, పదవీ రాజకీయ ఘర్షణలు కూడా దీనికి ఒక ముఖ్యమైన కారణం.

కాంగ్రెసులో ఉన్నవారిలో పండిత జవాహర్‌లాల్ నెహ్రూ సోషలిస్టు. పాశ్చాత్యమైన ఆలోచనలతో ప్రభావితుడైన వ్యక్తి. కాగా వల్లభభాయి పటేల్, ఇతర నాయకులు భారతీయతలో మునిగి తేలినవారు. సైద్ధాంతికమైన ఘర్షణలలో భారతదేశం లోని కమ్యూనిస్టు మేధావులు నెహ్రూకు సన్నిహితులు.

రాజీ లేని పటేల్ జాతీయవాదం కారణంగాను, స్వాతంత్ర్యానికి ముందు జరిగిన దేశ విభజన మొదలైన ఘటనలలో పాకిస్తాన్ సమస్య, సంస్థానాల విలీనం సమస్య–ఇలా అనేక సందర్భాలలో వాస్తవికమైన అంచనాలతో వ్యవహరించిన కారణంగాను –కాంగ్రెసుకు బయట ఉన్న అనేక శక్తులు – పటేల్‌ను ప్రశంసిస్తూ ఉండేవి. వాటిలో సంఘం కూడా ఒకటి. కాబట్టి ఈ ఇరువురు జాతీయ స్థాయి నాయకులలో ఒకరిని ఎవరైనా – పార్టీ లోపలివారైనా, బయటి వారైనా సరే– సమర్థించినట్లయితే వారు రెండవ వారికి వ్యతిరేకులుగా పరిగణించేవారు.

ఆ విధంగా ఆ ఇరువురూ ఉత్తర–దక్షిణ ధ్రువాల వంటి వారని, ఒకరికి సన్నిహితులైనవారు రెండవవారికి వ్యతిరేకులే అయి తీరాలని అనుకొంటూ ఉండేవారు. గాంధీజీతో పటేల్‌కు ఎంత సాన్నిహిత్యముందో, నెహ్రూకు అంతే సాన్నిహిత్యముంది. అయినప్ప టికీ ప్రధానమంత్రి కావటం మూలంగాను, పాశ్చాత్య ఆలోచనా రీతుల సమర్థకునిగాను, నెహ్రూకు పాశ్చాత్య ప్రపంచంలోనూ, ఆంగ్ల పత్రికలలోను, కమ్యూనిస్టులైన పాత్రికేయుల లోను విశేష ఆదరణ లభించింది.

ఈ దశలో విభజన జరిగి, కాలమేఘం కమ్మినట్లు విషాదంలో మునిగి ఉన్న ఖండిత హిందూస్థాన్‌ను మరో పిడుగుపాటు తాకింది. హిందూ మహాసభతో సంబంధాలున్న కొందరు హిందూ యువకులు మహాత్మాగాంధీని దేశవిభజనకు బాధ్యునిగానూ, పాకిస్తాన్ శ్రేయోభిలాషిగానూ భావించుకొని, ఆయనను హత్య చేసేందుకు కుట్రపన్నారు.

తదనుగుణంగా 1948 జనవరి 30న నాథూరాం గోడ్సే ప్రార్థనా సమావేశంలో పిస్తోలు ప్రేల్చి గాంధీజీని హత్య చేశాడు. ఏ వ్యక్తినైతే స్వాతంత్ర్యానికి ముందు (జిన్నా, ముస్లింలీగ్‌కు చెందిన ఆయన సహచరులు మినహాగా) దేశమంతా 'మహాత్మా' అని ప్రేమగా పిలిచి గౌరవించుకుందో, ఆయన వివేకమే తమ వివేకమని ఎంచుకొని పల్లెత్తుమాట ఎదురాడక, ఆయన ఇచ్చిన కార్యక్రమా లలో కళ్లు మూసుకొని పాలుపంచుకొన్నదో ఆ వ్యక్తి హత్యకు గురికావడం యావత్తు దేశానికి తీవ్రమైన హృదయాఘాతమే. గోడ్సే పిచ్చితనంతో కూడిన చేష్టకు హిందూ మానసం నిస్సందేహంగా సిగ్గుతో తలవంచుకొనే స్థితిని అనుభవిస్తూ ఉంది.

తాను హత్యకు గురికావడానికి నాలుగు నెలల ముందు మహాత్మాగాంధీ ఢిల్లీలోని భంగీకాలనీలో సంఘ శిబిరానికి వచ్చారు. అక్కడ ఆయన ఉపన్యసించారు. స్వయంసేవకులతో ఏ విధమైన సంకోచం లేకుండా ప్రశ్నోత్తరాలు జరిగినవి. ఈ విధమైన నిస్సం కోచ వ్యవహారానికి గాంధీజీ సంతోషించారు. ఆనాటి భ్రమలతో కూడిన పరిస్థితుల మధ్య స్వయంసేవకులకూ గాంధీజీని ప్రత్యక్షంగా చూసి, అర్థం చేసికొనడానికి ఒక అవకాశం లభించింది.

అయితే ఘోరమైన గాంధీ హత్యకు నేరుగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని దోషిగా చిత్రీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం సంఘంపై నిషేధం విధించింది. ఈ సమస్య మీద కూడా ప్రధానమంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ పటేళ్ల మధ్య ఏకీభావం లేదు. పటేల్ నెహ్రూకి వ్రాసిన లేఖలో ఇలా స్పష్టంగా పేర్కొన్నారు. "ఈ పనితో ఆర్ఎస్ఎస్‌కి ఏమీ సంబంధం లేదు. ఏవైనా ఇతర కృత్యాల గురించిన, తప్పుల గురించిన బాధ్యతను నిస్సందేహంగా సంఘంపై మోపవచ్చుగాని ఈ పనికి బాధ్యతను సంఘంపై మోపలేం".

1948 ఫిబ్రవరి 4న సంఘం మీద నిషేధం విధించినపుడు సాధారణ ప్రజానీకం సంఘం గాంధీజీకి వ్యతిరేకమే అయి ఉంటుందనే అభిప్రాయా నికి లోనుకావటం అసహజం కాదు. కాగా హత్య గురించి, దాని వెనుక కుట్ర గురించి, విచారణ జరిపిన రెండు కమిషన్లు కుట్రలో సంఘానికి ఏ విధమైన పాత్రా లేదని అభిప్రాయం వ్యక్తపరిచాయి. 1949 జులై 12న కేంద్ర ప్రభుత్వం సంఘంపై నిషేధాన్ని తొలగించింది.

అయినప్పటికీ, ప్రజ లందరూ దైవసమానుడైన వ్యక్తిగా భావించి అభిమానిస్తున్న వ్యక్తిని హత్య చేశారన్న ఆరోపణ ప్రభుత్వం వైపు నుండి వచ్చిన కారణంగానూ, మార్క్సువాదులైన రచయితలు, మేధావులు తమ రచనల్లో ఈ విషయానికి ప్రచారమిచ్చి మేధోవర్గంలో ప్రవేశపెట్టిన కారణంగానూ సంఘం గాంధీజీకి వ్యతిరేకమని, హింసాత్మకమైనదని ఒక ముద్ర ఏర్పడిపోయింది. ఫలితంగా హెడ్గేవార్ ప్రతిపాదిం చిన సంఘం ఆలోచనలు – గాంధీవాదం ఇవి రెండూ పరస్పరం వ్యతిరేకమైన ఆలోచనా విధానాలన్న తీరులో చూసే ఒక భ్రమ ఏర్పడి పోయింది. సంఘాన్ని స్థాపించడానికి ముందు తర్వాత కూడా గాంధీజీ నాయకత్వంలో జరిగిన ఉద్యమాలలో పూర్తి నిబద్ధతతో డా. హెడ్గేవార్ పాల్గొన్నారు. సహాయ నిరాకరణోద్యమంలో డా.హెడ్గేవార్ పాల్గొనటం ఆనాటి మధ్యప్రాంతాల తిలక్ వాదుల అభిప్రాయాలకు వ్యతిరేకం. ఆయన రాష్ట్రీయ మండలి నుండి బయటకు వచ్చి 'నాగ్‌పూర్ నేషనల్ యూనియన్' అనే సంస్థను నెలకొల్పారు. దీని వెనుక ఉన్న కారణాలలో ఒకటి– మండలిలో ఉన్నవారికి గాంధీజీ పట్ల ఉన్న వ్యతిరేకత.

డా. హెడ్గేవార్, గాంధీజీల దృక్కోణాలలో ఒక పెద్ద తేడా ఉంది. గాంధీజీ దృష్టిలో స్వాతంత్ర్యం కోసం చేసే ఉద్యమం అహింసా మార్గంలో నడవటమే సర్వోత్తమం. ఏ ఇతర మార్గాన్ని ఎవరు సూచించినా గాంధీజీకి నచ్చేది కాదు. విప్లవవీరుల ఉద్యమం పట్ల ఆయనకు ఏ మాత్రం సానుభూతి లేదు. డా?? హెడ్గేవార్ స్వాతంత్ర్య సాధనకు గాంధీజీ సూచించిన మార్గం ఉత్తమమైనదని భావించేవారు.

సహాయ నిరాకరణోద్యమంలోనూ, శాసనోల్లంఘన ఉద్యమ సందర్భంలోనూ ఆయన, అర్ధసైనిక శిక్షణను పోలిన శిక్షణను పొందిన స్వయంసేవకులూ గాంధీజీ ప్రవచించిన అహింసకు కట్టుబడి ఉంటామనే తమ ప్రతిజ్ఞను, ఉద్యమంలో పాటించవలసిన నియమ నిబంధనలనూ, మర్యాదలనూ తు.చ. తప్పకుండా నిల బెట్టుకొన్నారు. అయితే డా. హెడ్గేవార్ ఒక విషయంలో గాంధీజీతో ఏనాడూ ఏకీభవించలేదు. ఇతర మార్గాలను అనుసరించే దేశభక్తులను గాని, వారు చేపట్టిన



సాధనామార్గాల పవిత్రతనుగాని ప్రశ్నించటం డా. హెడ్గేవార్‌కు అంగీకారంగా ఉండేదికాదు.

"స్వాతంత్ర్యం సాధించటం కోసం ఆంగ్లేయుల బూట్లకు పాలిష్ చేయటం దగ్గరి నుండి ఆరంభించి, ఆ బూట్లనే వారి కాళ్ల నుండి లాగివేసి వాటితోనే నెత్తురు ధారలుగా కారేటట్లుగా చితకబాదటం వరకు అన్ని మార్గాలూ నా దృష్టిలో స్వాతంత్ర్య ప్రాప్తికి సాధనాలే. ఏ మార్గం పట్ల నా మనస్సులో తిరస్కార భావం లేదు. ఆంగ్లేయులను వెళ్లగొట్టి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి తీరాలన్నదే నాకు తెలుసు" అని డా. హెడ్గేవార్ అన్నారు.

ప్రజానీకంలోతెలివితేటలు, చదువు సంధ్యలూ, ఉన్నతా దర్జాలూ ఉండటంతో పాటు రాష్ట్రం శక్తిశాలి కావటంకూడా అవసరమని డా. హెడ్గేవార్ అభిప్రాయం. వెనుక 'బలం' దృఢంగా నిలబడి వెన్ను కాచి ఉన్నపుడే 'అహింస' ఏదైనా సాధించగల్గుతుంది. 'బలం' అనటంలో ఆయన ఉద్దేశం రాష్ట్రీయ చైతన్యం, ప్రజల సంఘటిత శక్తి. "బలం లేకుండా సంరక్షణ జరగదు. బలం సంఘటనలోనే ఉంటుంది. విఘటనకు దూరంగా ఉంటూ, బయట నుండి వచ్చే ఆక్రమణలను ఎదుర్కొనే సామర్థ్యం సంఘటనకు ఉండాలి" అని అన్నారు.

## ముస్లిం సమస్య

స్వాతంత్ర్యోద్యమ దినాలలో క్షేత్ర స్థాయిలో తన ప్రభావాన్ని పెంచుకొనడానికి కాంగ్రెసు యత్నిస్తూ ఉండేది. జాతీయ సంస్థ ఏదైనా సరే, అలా యత్నించాలి కూడాను. అయితే ఆనాడు కాంగ్రెసు నాయకత్వం ఎదుర్కొనవలసి వచ్చిన ఒక జటిల సమస్య – మహమ్మదీయులు జాతీయోద్యమాలకు దూరంగా ఉండిపోవటం, కాంగ్రెసును హిందూ వాదుల పార్టీగా చిత్రీకరించి దానిని దూరంగా ఉంచటమున్నూ. కాంగ్రెసు ఈ దేశ జాతీయతకు, సంస్కృతికి సరియైన నిర్వచనమిచ్చి దాని ప్రకారం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టి ఉన్నట్లయితే, మహమ్మదీయుల తటస్థ వైఖరి వేర్పాటువాదంగా మార్పు చెంది ఉండేది కాదు.

వారిని దగ్గరకు తీసికోవాలని కాంగ్రెసు ఎంతగా యత్నిస్తూ ఉందో, ముస్లింలీగ్ బేరసారాలశక్తి అంతగా పెరుగుతూ పోయింది. ముస్లిం సమాజాన్ని ఎలాగైనా జాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడానికై వారి కోరికలను, ఆకాంక్షలను, వారు విధించే షరతులను అంగీకరిస్తూ అన్నింటికి రాజీపడుతూ ఉండటమే తుష్టీకరణ విధానం.

1906లో ముస్లింలీగ్ స్థాపనతో దేశ రాజకీయాలలో వేర్పాటువాదానికి పునాదిరాయి పడింది. ఉద్యమ కాలమంతటా ఒకే వాస్తవం వ్యక్తమ వుతూ వచ్చింది–భారతదేశ స్వాతంత్ర్యం, మహమ్మదీ యుల అస్తిత్వం– ఇవి రెండూ వేరువేరు సమస్యలు.

హిందూ–ముస్లిం ఐకమత్యం నినాదాన్ని పదేపదే వల్లెవేయ డాన్ని, దాని వెనుక దాగి ఉన్న మనస్తత్వాన్ని దోషభూయిష్టమైనవిగా డా. హెడ్గేవార్ భావించేవారు. వారు అడుగుతూ ఉండేవారు. "ఈ దేశంలో వేరే ఇతర మతాలవారు లేరా? మరి కేవలం హిందూ–ముస్లిం ఐకమత్యం గురించే ఎందుకు మాట్లాడు తున్నారు? అందరం కలసి ఉండాలని ఎందుకు మాట్లాడటం లేదు?" ధార్మికంగా వేరువేరు అభిమతాలను కలిగి ఉన్న ప్రజల జాతీయత గురించి వేరువేరు అభిప్రాయాలు ఉండరాదని ఆయన అభిప్రాయం. ఏ దేశంలోనైనా జాతీయత ఒక్కటే ఉంటుంది. కలగూరగంపగా ఉండదు. పంచకూళ్ల కషాయంగా ఉండదు. అతుకులు వేసినదిగా ఉండదు.

1935 డిసెంబరులో మధ్య ప్రాంతాలలోని వర్ధా జిల్లా ఆర్వీలో సంఘం శీతాకాల శిక్షణ శిబిరంలో డా.హెడ్గేవార్ ఉపన్యసించారు. ఈ విషయంపై అందులో వారు వివరణ ఇచ్చారు. "గాంధీజీ హిందూ ముస్లిం ఐకమత్యం గురించి మాట్లాడు తున్నారు. నేనూ అదే కోరుతున్నాను. అయితే మన దృష్టికోణం వారికి కొంచెం తేడాగా ఉంది. 'సగటు మహమ్మదీయుడు బెదిరించేవాడూ, గద్దించే వాడూ కాగా, సగటు హిందువు పిరికివాడు' అని గాంధీజీ అంటు న్నారు. మహమ్మదీయులను సంతృప్తిపరచే తుష్టీకరణ విధానం ద్వారా ఐకమత్యం సాధించాలని ఆయన కోరుకొంటున్నారు. నేను మహాభారతం నుండి ఒక శ్లోకం చెప్పదలచాను.

**యయోరేవ సమం విత్తం యయోరేవ సమం బలమ్?**
**తయో ర్వివాహో మైత్రీచ నతు పుష్ట విపుష్టయోః??**

దీని అర్థమేమంటే సమానంగా శక్తి, ధనం గల్గిన సమఉజ్జీల మధ్యనే స్నేహం, వివాహం అర్థవంత మౌతాయి. అంతేగాని బలవంతునికి బలహీనునికి మధ్య కాదు. ఆ తర్వాత ఇంకా ఇలా చెప్పారు."హిందువులతో పోల్చినపుడు తాము ఎక్కువగా సంఘటితులమై ఉన్నామని మహమ్మదీయులకు అనిపిస్తూ వారి మనసులలో ఆ భావం ఉన్నంతవరకూ ఐకమత్యం అనే ఆలోచనవారికి నచ్చదని నేను అభిప్రాయపడుతున్నాను. హిందువులు కూడా సంఘటితులై ఉన్నారని, వారు స్వాతంత్ర్యం సంపాదించుకోగల సామర్థ్యం ఉన్నవారని వారికి అర్థమైన రోజున వారంతట వారే జాతీయ ప్రవాహంలో కలసిపోతారు".

1932 ఏప్రిల్ 16న బ్రిటిష్ ప్రధానమంత్రి 'కమ్యూనల్ అవార్డు'గా ప్రసిద్ధమైన మతాలవారీ నియోజకవర్గాల ఏర్పాటును ప్రకటించినపుడు డా.హెడ్గేవార్ దానిని వ్యతిరేకించారు. "కమ్యూనల్ అవార్డు పేరుతో ఈనాడు నాటిన ఈ వేర్పాటువాద విషబీజం ముందుముందు దేశవిభజనకు కారణమౌ తుంది." హిందూ–ముస్లిం సంబంధాల సమస్యను రాజకీయం చేసే వలసపాలకుల యత్నాలను డా. హెడ్గేవార్ తీవ్రంగా వ్యతిరేకించారు.

'స్వాతంత్ర్య' పత్రిక సంపాదకునిగా ఆయన ఇలా రాశారు. "భారతదేశంలో బ్రిటిషు సామ్రాజ్యవాదం సమంజసమైనదే అంటూ సమర్థించేవారు చెప్పిన అంశాలలో హిందూ–ముస్లింల మధ్య భేదభావాలు ఒకటి. బ్రిటిషువారు ఈ దేశాన్ని వదిలి వెళ్లిపోయి నట్లయితే హిందువులు–ముస్లింలు తమలో తాము కొట్టుకొంటారు, తలలు నరుక్కుంటారు అని వారు చెప్తూ ఉంటారు. ఇదంతా తప్పు.

బ్రిటిషు సామ్రాజ్యవాదం భారతదేశంలో పాగా వేయడానికి కారణం హిందూ–ముస్లింల మధ్య కలహాలు కారణం కాదు. అంతేకాదు, వారు వచ్చిన తర్వాతనే ఈ కలహాలు– తగాదాలు పెరిగాయి. ఒకవేళ హిందూ–ముస్లింల మధ్య తగాదా ఉందని అనుకుంటే మాత్రం – అందులో జోక్యం చేసికొనే అధికారం బ్రిటిష్ వారికి ఎవరిచ్చారు?

యూరోప్‌లోని దేశాల్లో ఏ రెండు వర్గాలో కొట్టుకొంటూ ఉంటే– జోక్యం చేసికొనడానికి వారు వెళ్తారా? హిందువులు, ముస్లింలు తమ మధ్య ఉన్న సమస్యను స్వయంగానే పరిష్కరించుకొంటారు. మాతృభూమి పుత్రులైన వారి మధ్య హిందువు ఏ విధమైన భేదభావాన్ని చూపించటం లేదు. మంచి ముస్లింలు అందరూ అతని కార్యపరిధిలోకి వచ్చేవారే".

ఈ దేశంలోని హిందూ తదితర మతాలవారు ఏ జాతికి (Race) చెందినవారో, ఏ సంస్కృతి సభ్యతలకు చెందినవారో, భారతీయ ముస్లింలు కూడా చారిత్రకంగా ఆ జాతికి చెందినవారే. కాబట్టి సమానమైన నాగరికత, సంస్కృతి, ఒకే తెగ లేక జాతి (Race), చరిత్రలు కారణాలుగా భారతీయు లందరినీ ఒక జాతీయతకు చెందినవారుగా డా.హెడ్గేవార్ భావించేవారు. ఆ జాతీయతలో భాగస్వాములైన వారినే వారు 'హిందూ రాష్ట్రం' అనే పదంతో వ్యక్తీకరించారు.

డా.హెడ్గేవార్ ఇలా రాశారు."స్వరాజ్యం గురించి పోరాటం ప్రారంభమైన నాటి నుండి, హిందువులకు మహమ్మదీయులకూ మధ్య దూరం పెరిగిపోయింది. నాయకులు ఐకమత్యాన్ని కూడగట్టటంకోసం ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తూ, ప్రయోగాలు చేస్తూ వచ్చారు. కాని అవన్నీ వ్యర్థమని రుజువైనాయి. అప్పుడు వారికి ఒప్పందం ద్వారా ఐకమత్యం సాధించవచ్చునని తోచింది. బెంగాలు ఒప్పందం దాని పరిణామమే. స్వరాజ్య పార్టీవారు బెంగాలు విధాన మండలిలో అధికారి వర్గంతో తలపడినప్పుడు ఈ ఒప్పందం అర్థం ఏమిటి?

ఆంగ్లేయుల ప్రభుత్వానికి వ్యతిరేకంగా మహమ్మ దీయులు పోరాడేటట్లుగా చేయడానికి హిందువులు మహమ్మదీయులకు కొన్ని విశేష సదుపాయాలు చేసే షరతులను అంగీకరించి తీరాలనిగదా దీని అర్థం. మరి ఈ విషయంలో కొంచెం లోతుగా ఆలోచిద్దాం. స్వరాజ్యం కావలసింది ఒక్క హిందువులకేనా? ఇది వారికి మాత్రమే సంబంధించిన సమస్యా? కాదు గదా!


ఈ సమస్య వాస్తవానికి దేశ ప్రజలందరిదీ– వారు ఏ కులంవారైనా, ఏ మతంవారైనా, ఇంకా ఏ ఇతర వర్గానికి చెందిన వారైనా సరే. అలాంటప్పుడు మహమ్మదీయులు స్వాతంత్ర్యో ద్యమంలో పాల్గొనడానికి షరతులు విధించటమేమిటి?. స్వరాజ్యాన్ని గూర్చిన అవగాహన మనలో మనం ఏ సముదాయానికైనా విశేష సదుపాయాలను, కోరే కోర్కెలను తిరస్కరిస్తుంది".

సామ్రాజ్యవాదంతో తలపడి సంఘర్షణ సాగించటం అనే ప్రయ త్నానికి ముందుగా మహమ్మ దీయుల సమస్యకు ప్రాధాన్యమివ్వాలనే ఆలోచనలను వదిలి పెట్టాలని డా. హెడ్గేవార్ భావించేవారు. ఆనాటి హింసాకాండ, మహిళలపై అత్యాచారాలు వంటి సమస్యల పరిష్కారానికి ఏదో హిందూ సైన్య సురక్షాదళం వంటి వాటిని ఏర్పరచడానికి బదులుగా హిందువులు స్వయంగా సంఘటితులై వాటిని నిరోధించాలని కోరేవారు.

హిందువులు సంఘటితు లైనపుడు వారిపై ఆక్రమణ చేయాలనే ప్రవృత్తి దానంతట అదే పరిసమాప్తమైపోతుంది. హిందూ– ముస్లిం సమస్యపట్ల గాంధీజీ, డా.హెడ్గేవార్, డా. ముంజే గార్ల దృష్టి కోణాలను ఈ విధంగా స్పష్టీకరించవచ్చు.

గాంధీజీ ముస్లింల వేర్పాటువాదాన్ని, స్వాతంత్ర్య సాధనపట్ల వారి తటస్థ వైఖరిని గమనించి వారిపట్ల ఉదారంగా, సర్దుబాట్లు–రాజీలతో కూడిన ఆచరణ ద్వారా వారి హృదయ పరివర్తన తీసికొని రావాలని కోరుతూ ఉండేవారు. డా. ముంజే, హిందూ మహాసభలోని ఇతర నాయకులు అధికసంఖ్యాకవాదం, హిందూ ఉగ్రతలను వేర్పాటువాదానికి, స్వాతంత్ర్య సాధనపట్ల తటస్థవైఖరికి సమాధానాలుగా భావించే వారు.

ఈ ఇరువురికి దూరంగా డా.హెడ్గేవార్ ఈ కీలకమైన సమస్యకు మౌలికమైన సమాధానాన్ని సూచించారు. హిందువులను సకారాత్మకంగా సంఘటితపరచటం, వారి మధ్య నెలకొని ఉన్న సామాజిక అసమానతలను రూపుమాపటం, జాతీయతపట్ల సమర్పణభావాన్ని పెంపొందించటం ఈ చర్యల సమాహారమే ముస్లింల మానసికతలో స్థిరంగా నిలిచే మార్పును తీసుకొచ్చే ఏకైకమార్గమని డా. హెడ్గేవార్ విశ్వసించారు.



# అఖండ 2 తాండవం: బ్లాస్టింగ్ రోర్

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటేనే ఫ్యాన్స్‌కి పూనకాలు రావాల్సిందే. ఈ కాంబోలో వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బ్లాక్‌బస్టర్ అయ్యారు. ఈ హ్యాట్రిక్ విజయాల తర్వాత ఈ కాంబోలో వస్తున్న నాలుగో చిత్రం 'అఖండ 2 తాండవం'. 2021లో వచ్చిన అఖండ సినిమాకు ఇది సీక్వెల్. ఈ సినిమా నుంచి కొద్ది రోజుల క్రితం వచ్చిన అప్‌డేట్స్ సినిమాపై మరింత హైప్ పెంచేశాయి. తాజాగా బ్లాస్టింగ్ రోర్ అంటూ చిన్న టీజర్‌ని వదిలింది చిత్ర యూనిట్. ఈ వీడియోలో బాలకృష్ణ, బోయపాటి స్టైల్‌లో యాక్షన్ అదరగొట్టారు. "సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో.. ఏ సౌండ్‌కి నవ్వుతానో.. ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలియదు" అంటూ బాలయ్య పవర్‌ఫుల్ డైలాగ్‌తో కేక పెట్టించారు. ఇక ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్‌గా నటిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. సంయుక్త ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై ఎం తేజస్విని నందమూరి సమర్పణలో ఈ సినిమా డిసెంబర్ 5న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. తమన్ ఈ సినిమాకు సంగీతం అందించారు.

# మరో సీక్వెల్ ప్లాన్ చేస్తున్న సుకుమార్!

టాలీవుడ్ టాప దర్శకుల్లో సుకుమార్ ఒక్కడే రెండు సీక్వెల్స్ తీశాడు. 'ఆర్య' మూవీకి సీక్వెల్‌గా 'ఆర్య 2', 'పుష్ప ది రైజ్' మూవీకి సీక్వెల్‌గా 'పుష్ప 2: ది రూల్' సినిమాలు వచ్చాయి. ఇప్పుడు సుక్కు కాంపౌండ్ నుంచి మరో సీక్వెల్ రానుంది. సుకుమార్ అందించిన కథతో తెరకెక్కిన 'కుమారి 21ఎఫ్' మూవీకి సీక్వెల్ తెరకెక్కించ బోతున్నట్టు ఫిల్మ్ నగర్ సమాచారం. 2015లో సుకుమార్ అందించిన కథతో పల్నాటి సూర్య ప్రతాప్ అనే నవ దర్శకుడు 'కుమార్ 21F' మూవీని తెరకెక్కించాడు. రాజ్ తరుణ్, హెబ్బా పటేల్ ముఖ్య పాత్రల్లో నటించిన ఈ మూవీ.. పదేళ్ల క్రితమే రూ.50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది..

ఈ మూవీకి సుకుమార్ సమర్పకుడిగా వ్యవహరించాడు. సుకుమార్ తమ్ముడు బండ్రెడ్డి విజయ్ ప్రసాద్ నిర్మించాడు. ఈ మూవీకి సీక్వెల్‌గా 'కుమార్ 22%ఖీ%' మూవీని ప్లాన్ చేస్తోందట చిత్ర యూనిట్. ఈ మూవీని సుకుమార్ భార్య తబితా సుకుమార్ నిర్మించబోతున్నట్టు సమాచారం. గతంలో 'మారుతినగర్ సుబ్రహ్మణ్యం' సినిమాకి సమర్పకురాలిగా వ్యవహరించింది తబితా సుకుమార్...

'కుమారి 21F' మూవీతో పూర్తి స్థాయిగా సినీ నిర్మాణంలోకి అడుగుపెట్టాలని భావిస్తోందట తబితా సుకుమార్. ఈ చిత్రానికి సుకుమార్ మరోసారి స్వయంగా కథను అందించబోతున్నాడు. 'కుమార్ 21F చిత్ర దర్శకుడు సూర్య ప్రతాప్ దర్శకత్వంలోనే సీక్వెల్ తెరకెక్కుతుందా? లేక కొత్త దర్శకుడికి ఆ బాధ్యతలు ఇస్తారా? మొదటి పార్ట్‌లో నటించిన రాజ్ తరుణ్, హెబ్బా పటేల్ సీక్వెల్‌లో నటించే అవకాశం లేదు.



ఎందుకంటే ఈ మూవీ సక్సెస్ తర్వాత వచ్చిన క్రేజ్‌ని రాజ్ తరుణ్ కానీ, హెబ్బా పటేల్ కానీ కాపాడుకోలేకపోయారు. కాబట్టి యూత్‌లో క్రేజ్ ఉన్న కొత్తవాళ్లతో 'కుమార్ 21F' మూవీ తీయాలని అనుకుంటుందోట చిత్ర యూనిట్...

# గుమ్మడి నర్సయ్య బయోపిక్‌లో శివ రాజ్‌కుమార్!

కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్, తెలుగులో రామ్ చరణ్‌తో కలిసి 'పెద్ది' మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీతో పాటు మరో తెలుగు సినిమాకి కూడా సైన్ చేశాడు శివ రాజ్‌కుమార్. 'గుమ్మడి నర్సయ్య' బయోపిక్‌తో తెలుగులోకి హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు శివ రాజ్‌కుమార్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నా, కనీసం సొంతంగా ఒక్క స్కూటర్ కూడా కొనుక్కోలేకపోయిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత కథ ఆధారంగా 'గుమ్మడి నర్సయ్య' మూవీ తెరకెక్కుతోంది. పరమేశ్వర్ హిర్వాలే అనే కొత్త దర్శకుడు, 'గుమ్మడి నర్సయ్య' బయోపిక్‌ని తెరకెక్కిస్తున్నాడు. ప్రవళ్లిక ఆర్ట్స్ క్రియేషన్స్‌పై ఎన్ సురేష్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు..

భుజాన ఎర్ర శాలువా వేసుకుని, తెల్లని కుర్తా పైజామాలో ఎర్ర జెండా ఉన్న సైకిల్ పట్టుకుని.. అసెంబ్లీ ముందు ఉన్న ఎమ్మెల్యేగా శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) పార్టీకి చెందిన గుమ్మడి నర్సయ్య, భద్రాచలంలోని ఎల్లందు ప్రాంతానికి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. 1978లో రైతుల సమస్యలు, గిరిజన తెగలకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి చలించిపోయిన గుమ్మడి నర్సయ్య, రాజకీయాల్లోకి వచ్చారు.

టేకులపల్లి అనే గ్రామానికి సర్పంచిగా గెలిచి, ఆ తర్వాత 1983లో ఎమ్మెల్యేగా మారారు. అయితే ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కనీసం ఖరీదైన చెప్పులు కూడా లేకుండా అత్యంత సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. ఆయన జీవితంతో స్ఫూర్తి పొందిన పరమేశ్వర్ హిర్వాలే, 2022లోనే 'గుమ్మడి నర్సయ్య' బయోపిక్‌ని అనౌన్స్ చేశాడు. ఆయన జీవితంలో ఎవ్వరికీ తెలియని ఎన్నో విషయాలను సేకరించి, పరిశోధన చేసి... సెట్స్ మీదకి తీసుకెళ్లేందుకు మూడేళ్ల సమయం పట్టినట్టు సమాచారం..





# బాలీవుడ్‌ను రూల్ చేస్తున్న రష్మిక...



రష్మిక మందన్న ఇప్పుడు బాలీవుడ్ బాక్స్ ఆఫీస్ ను రూల్ చేస్తుంది. మొన్నా మధ్య నాగార్జున చెప్పినట్టు 2000 కోట్ల హీరోయిన్ ఆమె. పుష్ప, చావా, యానిమల్ సినిమాల సూపర్ హిట్లతో ఆమె ఎవ్వరికీ సాధ్యం కానీ రికార్డు క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు వరసపెట్టి తెలుగు, హిందీలలో సినిమాలు చేస్తున్న రష్మిక రీసెంట్ మూవీ 'థామా' కూడా హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాకు ఆయుష్మాన్ ఖురానా సినిమాగా కంటే రష్మిక సినిమాగానే ఎక్కువ క్రేజ్ వచ్చింది అని చెప్పాలి. అది ఇప్పుడు మన నేషనల్ క్రష్ రేంజ్. రష్మిక దెబ్బకు 'థామా' మూవీ అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. దాంతో ఇప్పుడు రష్మిక బాలీవుడ్ తన పేరు మీద ఒక అరుదైన రికార్డు నెలకొల్పింది....

హిట్టు మాత్రమే మాట్లాడే ఇండస్ట్రీ ఇది. ఏ సినిమా హిట్టవుద్దో ఏది ఫట్టవుతుందో ఎవ్వరూ జడ్జ్ కూడా చెయ్య లేరు. అటువంటి పరిశ్రమలో ఇప్పుడు రష్మిక నెలకొల్పిన ఆ అరుదైన రికార్డు ఏంటంటే 2025 లో ఆమె 3 హిందీ సినిమాల్లో నటిస్తే ఆ మూడు సినిమాలు ఘన విజయాలు సాధించాయి. అంతే కాదు 2025 టాప్ 5 బాలీవుడ్ ఓపెనింగ్స్ లో ఆమె సినిమాలే మూడు ఉన్నాయి. ఇది ఒక అరుదైన రికార్డు. పోనీ ఆమె నటించిన సినిమాలు కూడా ఏమీ నాలుగు డైలాగులు, మూడు పాటల్లో డాన్సులు ఉండే గ్లామర్ డాల్ హీరోయిన్ పాత్రలు కాదు. హిస్టారికల్ డ్రామా, యాక్షన్ థ్రిల్లర్, హారర్-కామెడీ ఇలా వేటికవే విభిన్నమైన చిత్రాలు. ఒకసారి ఆమె వసూళ్ళలో క్రియేట్ చేసిన రికార్డ్ ను చూద్దాం...

**థామా:**

మొన్న దీపావళి కానుకగా అక్టోబర్ 21 రిలీజయిన 'థామా' సినిమా అదిరిపోయే ఓపెనింగ్స్ వసూలు చేసింది. మ్యాడాక్ ఫిలిమ్స్ హారర్ కామెడీ యూనివర్స్ లో 5 వ భాగంగా తెరకెక్కిన ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగల్ రిలీజయినప్పటి నుండి ఈ మూవీకు విపరీతమైన హైప్ వచ్చింది. కారణం ఒక్కటే రష్మిక మందన్న. ఈ పాటలో గతంలో ఎన్నడూ లేనట్టు అదిరిపోయే బోల్డ్‌లుక్‌లో కనిపిం చిన రష్మిక కుర్రకారు గుండెల్లో గుచ్చింది. ఈ సినిమా కోసం వెయిట్ చేసేలా చేసింది. దానికితో మలైకాతో చేసిన రెండో సాంగ్ రిలీజవ్వటంతో హైప్ ఇంకా పెరిగింది. ఆల్రెడీ వరసపెట్టి హిట్లతో జోరు మీద ఉన్న రష్మిక క్రేజ్ తోడయ్యి ఈ సినిమాకు అదిరిపోయే ఓపెనింగ్స్ సాధించి పెట్టింది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా 31.92 కోట్లు వసూలు చేసింది. భారతీయ బాక్సాఫీస్‌లో మాత్రం 25.11 కోట్లు వసూలు చేసి టాప్ 5లో ఉన్న సయ్యారాను వెనక్కి నెట్టి 4వ స్థానంలో నిలబడింది.



**ఛావా:**

రష్మిక, విక్కీ కౌశల్ జంటగా నటించిన ఈ సినిమా ఎంత పెద్ద హిట్టో చెప్పనవసరం లేదు. ఈ మూవీ వరల్డ్ వైడ్ ఏకంగా 807.91 కోట్లు వసూలు చేసింది రికార్డులు క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 14 న విడుదలైన ఈ సినిమా మొదటి రోజు ఇండియా నెట్ 31 కోట్లు వసూలు చేసి 2025 టాప్ 5 ఓపెనింగ్స్ సినిమాల్లో 2 వ స్థానం లో నిలిచింది. ఇక వరల్డ్ వైడ్ వసూళ్లు చూసినట్లయితే 50.05 కోట్లు కొల్లగొట్టింది. ఇది రష్మిక చేసిన ఫస్ట్ పీరియాడిక్ డ్రామా. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు మరాఠా వీరుడు శివాజీ కొడుకు శంభాజీ మొఘలులపై చేసిన పోరాటం ఆధారం. ఈ సినిమా లో రష్మిక చేసిన పాత్ర ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది.

**సికందర్:**

సల్మాన్ జతగా రష్మిక చేసిన ఈ సినిమాకు AR మురుగదాస్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలయ్యాక ఫ్లాప్ గా నిలిచినా ఓపెనింగ్స్ వసూళ్లు అదరగొట్టింది. ఈ మూవీ తొలిరోజు వరల్డ్ వైడ్ 54.29 కోట్లు వసూలు చేసింది. దేశీయంగా నెట్ 26 కోట్లు నెట్ వసూలు చేసి టాప్ 5 లిస్టులో మూడో స్థానం లో నిలబడింది.

**2025 టాప్ 5 హిందీ ఫస్ట్ డే ఓపెనింగ్స్**

వార్ 2 - రూ. 52 కోట్లు
ఛావా - రూ. 31 కోట్లు
సికందర్ - రూ. 26 కోట్లు
థామా - రూ. 25.11 కోట్లు
హౌస్ ఫుల్ 5 - రూ. 24 కోట్లు

ఇక 2025 ఫస్ట్ డే ఓపెనింగ్స్ లో తొలిస్థానంలో నిలబడ్డ చిత్రం కూడా మన టాలీవుడ్ హీరో దే కావడం విశేషం. ఎవరో తెలుసా? మన యంగ్ టైగర్ ఎన్టీఆర్. అతను చేసిన తొలి హిందీ చిత్రం 52 కోట్ల నెట్ వసూళ్లతో టాప్ 1 ప్లేస్ లో నిలబడింది. ఈ విధంగా చూస్తే 2025 లో టాప్ 5 లో 4 సినిమాలు మన టాలీవుడ్ స్టార్స్ పేరు మీద ఉన్నాయని చెప్పొచ్చు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**